
# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com సోమవారం | 01 | జూన్ | 2026 | పేజీలు : 16





## జావేద్ ఆశయాలను కొనసాగిస్తాం

- పార్టీ కష్టకాలంలో అంకితభావంతో పని చేసిన నాయకుడు
- కొనియాడిన కాంగ్రెస్ నేతలు
- మహమ్మద్ జావేద్ సేవలకు కాంగ్రెస్ ఘన నివాళి

**ఖమ్మం, మే 31(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, టీపీసీసీ సభ్యుడు మహమ్మద్ జావేద్ భాయ్ సేవలను స్మరించుకుంటూ ఆదివారం ఖమ్మం నగరంలోని రెడ్ హిల్స్లో ఘన స్మారక సభ నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన జావేద్ భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ అగ్రనేతలు నివాళులర్పించారు. ఆయన అకాల మరణం పార్టీకి, ఖమ్మం నగరానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజహరుద్దీన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జావేద్ భాయ్ పార్టీ పట్ల చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావాన్ని కొనియాడుతూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.ప్రత్యేకంగా మాట్లాడిన మీనాక్షి నటరాజన్, జావేద్ భాయ్ కేవలం ఖమ్మం లేదా తెలంగాణకే పరిమితమైన నాయకుడు కాదని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంస్థాగత కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. పార్టీ అభివృద్ధి 2లో..

## మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- అన్ని మతాల ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

కూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, మే 31(మనం న్యూస్):** మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం (గణపేశ్వరాలయం) పునర్నిర్మాణ,అభివృద్ధి పనులకు రూ.3 కోట్ల 30 లక్షల 50 వేల వ్యయంతో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు దేవుళ్లు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని, అయితే ప్రజా ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తోందన్నారు. ప్రతి మతం యొక్క ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన సహకారం 2లో..

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- వరదల నుంచి ఖమ్మం పట్టణాన్ని రక్షించేందుకు రూ.690 కోట్లతో రక్షణ గోడల నిర్మాణం
- జూన్ నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా పనులు పూర్తి చేయాలి
- రైతుల ప్రయోజనాల కోసం 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మే 31(మనం బ్యూరో):** ఖమ్మం పట్టణాన్ని వరదల ముంపు నుంచి రక్షించేందుకు చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.బైపాస్ రోడ్డు ఎఫ్.సి.ఐ. నుంచి వెంకటేశ్వర నగర్ బొక్కలగడ్డ వరకు నిర్మాణంలో ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మున్నేరు వరదల కారణంగా పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఖమ్మం పట్టణాన్ని సురక్షితంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం 690 కోట్ల వ్యయంతో మున్నేరు రక్షణ గోడల నిర్మాణానికి ఆమోదం తెలిపిందన్నారు.మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అధికారులు సమర్ధవంతంగా పనిచేసి దాదాపు భూసేకరణ పూర్తి చేశారని తెలిపారు. మరో 240 మీటర్ల మేర భూ సేకరణ పెండింగ్లో ఉందని, దానిని కూడా త్వరితగతిన పూర్తి చేసి జూన్ నెల నాటికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు కుడి, ఎడమ వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు అత్యధికంగా పేద ప్రజలు నివసించే ప్రాంతమని, జూలై, ఆగస్టు నెలల్లో వచ్చే వరదల సమయంలో మున్నేరు జలాలు పట్టణంలోకి ప్రవేశించకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.2027 మార్చి నాటికి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరంలో బైపాస్ రోడ్డు నుంచి 2లో..

# ఘనంగా ఆదివాసిల కొర్రాజుల కొలుపు జాతర ప్రారంభం

## రాజు గొడుగు దేవర జెండాలు ఆవిష్కరణ

## ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడదానికి జాతర మహోత్సవాలు : ఆదివాసి పెద్దలు







**దుమ్ముగూడెం, మే 31( మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సీతానగరం( నడిగడ్డ)లో తరతరాలుగా ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహిస్తున్న కొర్రాజుల కొలుపు 42 వ జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివాసీ పూర్వీకులు పూర్వకాలం నుండి ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ప్రకృతిని కొలిచే ప్రేమికులు అందులో భాగంగానే సీతానగరంలో తరతరాలుగా ఈ కొర్రాజుల కొలుపు జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్నారు. కుర్రాజు అనే ఈ ప్రాంత ఆదివాసుల ఆరాధ్యుడు పూర్వం ఈ ప్రాంత రాజ్యాన్ని పరిపాలించాడని ప్రజలను సుభిక్షంగా ఉంచుతూ కంటికి రెప్పలా కాపాడు కునేవారని ఈ ప్రాంత ఆదివాసుల నమ్మకం. పూర్వం రోజుల్లో జాతర నిర్వహిస్తున్న సమయంలో రాజు పులి ఈ ప్రాంతాన్ని సంచరించి జాతరను తిలకించి వెళ్ళేది అనేది ఈ ప్రాంత ఆదివాసీలు చెప్పుకుంటుంటారు. నేటి తరం ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోయా పరిస్థితి దాపురించిందని పూర్వీకులు వారసత్వ సంపదగా ఇచ్చిన ఈ ఆదివాసి జాతరలను ఆదివాసి ప్రజలు కుటుంబ సమేతంగా తిలకించి చరిత్రను తెలుసుకుని భవిష్యత్తు తరాలకు అందించాలని ఆదివాసి పెద్దలు విజ్ఞప్తి చేశారు. అంతటి మహత్తరం కలిగిన ఈ కొర్రాజుల జాతరకు ఆదివారం ఉదయం పందిరి ముహూర్తాన్ని నిర్వహించిన పూజారులు పెద్దలు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి సాయంత్రం పవిత్ర గోదావరి నది లో గంగా స్థానం గావించారు కొర్రాజుల దేవరను అలంకరించారు. రాజు గొడుగు, దేవర గొడుగులను ఆవిష్కరించారు. అనంతరం ఊరేగింపుగా గ్రామస్తుల పూజలు అందుకుంటూ ఆలయానికి దేవర్లను దేవుళ్లను తీసుకొచ్చారు. అనంతరం రాత్రి డప్పు వైద్యాలతో సంబరాలు నిర్వహించి ఆదివాసి నృత్యాలు రేల పాటలు రేలా డాన్సులతో యువత మహిళలు సందడి చేశారు. ఐదు రోజులపాటు జరిగి ఈ జాతర మహోత్సవంలో రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నేవేద్య పూజ, సంబరాలు నిర్వహించినట్లు, మూడవరోజు , దేవరజెండాలతో స్థానిక గ్రామాలను సందర్శించడం ఉన్నట్లు, నాలుగవ రోజు (బుధవారం) భక్తులు చెల్లించుట సాయంత్రం భూదేవి గంగా స్నానాలు అనంతరం కుర్రాజుల దేవర రాజు గొడుగు దేవరజెండాలతో ఇంటింటికి తిరిగి పూజలు అందుకోనున్నట్లు, ఐదవ రోజు గురువారం వనదేవర గ్రామ ప్రదేశం జరిగిన అనంతరం వనాలను (సరులు ) (మూడు పెద్ద వృక్షాలు) వేలాది మంది ప్రజలు మోసుకుంటూ గ్రామ పోలిమేరలలో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించినట్లు పూజారులు తెలిపారు. ఆదివాసీలు అత్యంత విశ్వాసంగా పవిత్రంగా భావించే ఈ వనం తిరుగు మహోత్సవ కార్యక్రమాన్ని తిలకించ డానికి వేలాదిమంది ప్రజలు తరలివస్తారని వారు తెలిపారు. గురువారం రాత్రి గ్రామంలో చిన్న పెద్ద కుటుంబ సభ్యులు అందరూ కలిసి జాతర వద్దకు తరలి వెళ్లి పెద్ద చిన్న తేడా లేకుండా యువతి యువకులు ఆదివాసీ నృత్యాలు ఆటపాటలతో తెల్లవారులు సందడి చేస్తారు. రాత్రి 12 గంటలకు అఖండ జ్యోతి తో అగ్నిగుండం వెలిగించి శుక్రవారం తెల్లవారుజాము 5 గంటలకు దేవతలు అగ్నిగుండం దాటుకుంటూ వెళ్లడంతో జాతర ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో ప్రధాన పూజారి కొమరం శ్రీనివాసరావు, పిన పెద్ద పూనెం. ధర్మయ్య, గ్రామ పటేల్ కొమరం దామోదరరావు, గ్రామ పెద్దలు పూనెం వెంకటస్వామి, గౌరారపు సాంబశివరావు, గౌరారపు నరసయ్య, పోడియం జానకిరావు,పొడి ముసలయ్య , పోడియం హర్షవర్ధన్, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు సిద్ధం కండి

## –సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్

**ఖమ్మం, మే 31(మనం న్యూస్):** ప్రజా ఉద్యమాలకు సిపిఐ కార్యకర్తలు సిద్ధం కావాలని ప్రజా ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని కేవలం సంపన్నులు అవినీతి పరుల కోసమే పాలన సాగుతుందన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ని రాజన్నగూడెంలో ఆదివారం పార్టీ పతాకాన్ని మల్లేష్ ఆవిష్కరించారు.కమ్యూనిస్టుపార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో మల్లేష్ మాట్లాడుతూ ప్రజా –సమస్యలను పట్టించుకునే స్థితిలో పాలకులు లేరన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలోనూ, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలోనూ పాలకులు వైఫల్యం చెందారన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని హామీలను నిలబెట్టుకునే దిశగా పాలన సాగడం లేదన్నారు. ముఖ్యంగా మహిళలకు –ఇచ్చిన నెలకు రూ.2,500, తులం బంగారం పథకాలను వెంటనే అమలు చేయాలని మల్లేష్ డిమాండ్ చేశారు. –సంక్షేమ పథకాలకు సంబంధించి పింఛన్ పెంపు, పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని మల్లేష్ తెలిపారు. నగర ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, స్థానిక సిపిఐ నాయకులు నజీర్, జానిమియా, మదార్ సాహెబ్, జొన్నలగడ్డ వెంకన్న, హుస్సేన్మియా, చాంద్మాయా, నాగనబోయిన నాగేశ్వరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, ఆముదల వెంకన్న, పాల్గొన్నారు.

# సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

## –మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా

**ఖమ్మం, మే 31(మనం న్యూస్):** విదేశాల్లో ఉన్నత విద్యలను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థుల కొరకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న సీఎం ఓవర్సీస్ పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఐదు లక్షల రూపాయల లోపు కలిగి, 01-01-2026 నుంచి 30-06-2026 లో అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్, సింగపూర్, జర్మనీ, సౌత్ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ దేశాలలో పీజీ (ఇంజనీరింగ్) పీహెచ్.డీ (ఇంజనీరింగ్)లలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు మాత్రమే ఈ స్కాలర్ షిప్ లు పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ సర్టిఫికెట్లు, జీఆర్ఈ/జీమాట్ పరీక్ష స్కోర్ కార్డు, టోఫెల్/ఐలట్స్ స్కోర్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్, విదేశీ విద్యాలయాలలో చేరినట్లు ధ్రువీకరణపత్రం, బ్యాంకు పాసు పుస్తకం, పాస్పోర్ట్ ఫోటో, ఒరిజినల్ ట్రాన్ స్క్రిప్ట్ పత్రాలతో జూన్ 30 వ తేదీ లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ నందు తమ వివరాలను నమోదు చేసుకొని హార్డ్ కాపీలను తమ తమ జిల్లాలలో గల మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయాలలో అందించాలని తెలిపారు. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన వారికి 20 లక్షల రూపాయలతో పాటు విమాన చార్జీల నిమిత్తం 60 వేల రూపాయలు కూడా అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

# జావేద్ ఆశయాలను కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోసం వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో కలిసి పనిచేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు.జావేద్ భాయ్ ఆశయాలను ఆయన కుమార్తె షహెలా జావేద్ కొనసాగిస్తానని ముందుకు రావడం శుభపరిణామమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఆమె రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, జావేద్ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జావేద్ భాయ్ సేవలను స్మరించుకుంటూ భావోద్వేగ నివాళులర్పించారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగవంతంగా..

(మొదటి పేజీ తరువాయి)

కేబుల్ బ్రిడ్జి వరకు రెండు వైపులా రక్షణ గోడల నిర్మాణం పూర్తయితే ప్రజలకు గణనీయమైన భద్రత కలుగుతుందని, ఆ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు.అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూరాష్ట్రంలో ఇప్పటివరకు 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట కొనుగోలు చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో భారీ స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కొనుగోళ్లు కొనసాగిస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పశ్చిమ బెంగాల్ ఎన్నికలు, ఎండల తీవ్రత తదితర కారణాలతో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పంట కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. అవసరమైతే సరిహద్దు ప్రాంతాల్లోని గోదాములను కూడా వినియోగిస్తూ ప్రభుత్వం పంట సేకరణ కొనసాగిస్తోందన్నారు.క్వింటాల్కు వెయ్యి రూపాయలకు పైగా నష్టం వచ్చినప్పటికీ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరిగిందని, దేశం మొత్తం కూడా 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు జరగలేదని ఈ అంశాలను గమనించుకోవాలని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యమే ప్రజా ప్రభుత్వ విధానం

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల సమ్మక్క– సారలమ్మ జాతరను అత్యంత ఘనంగా నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి వంద కోట్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 350 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారని, మరో వారం నుంచి పది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గోదావరి పుష్కరాల నాటికి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం ఆలయ పరిసర ప్రాంతాల్లో భూసేకరణ కోసం ఇప్పటికే 68 కోట్లు వ్యయం చేసినట్లు చెప్పారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి ప్రాంతాలు అన్ని దేవాలయాలు అభివృద్ధికి మొత్తం వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే గణపేశ్వరాలయం అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల అభివృద్ధికి కూడా ప్రజా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గణపేశ్వరాలయం ప్రాంత ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక క్షేత్రమని అన్నారు. 3 కోట్ల 30 లక్షల వ్యయంతో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రహదారులు, విద్య, దేవాలయాలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల సమ్మక్క–సారలమ్మ జాతర అభివృద్ధి పనులను స్వల్ప వ్యవధిలోనే విజయవంతంగా పూర్తి చేసినట్లుగానే, గణపేశ్వరాలయం అభివృద్ధి పనులను కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల అమలును నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, డీఈ, ఏఈలు, డీపీఓ రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, అర్చకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం



## బిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు తాతా మధు జన్మదిన వేడుకలు

**నేలకొండపల్లి, మే 31 (మనం న్యూస్):** నేలకొండపల్లి మండలబీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు తాతా మధుసూదన్ నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ.... ప్రజలకు కార్యకర్తలకు తోడుగా నిలిచే నేత, ప్రజల మనసులను గెలిచే నేత, అధికార పక్షాన్ని సైతం ప్రశ్నించే వ్యక్తి తాత మధుసూదన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి, మండలం బీఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ వెన్నంబోయిన శ్రీను, పైనంపల్లి ౹ాూజ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు, కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదిరెడ్డి, మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి రేణుబాబు, ఎస్.కె హుస్సేన్, బచ్చలకూరి శ్రీను,మాదాసు ఆదాం, టౌన్ నాయకులు కొండ కనక ప్రసాద్, కాటూరి ప్రసాద్, 7వ వార్డు నెంబర్ లింగం ఎలమంద, యూత్ నాయకులు దాసరి ఉదయ్, సోడిపోంగు ప్రశాంత్,ముక్తవరపు కిషోర్,పగిడికత్తుల సిద్ధు,పగిడికత్తుల వినయ్, చింతమల్ల వెంకటేష్, బొనిగల భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా 10 చొప్పున ఆర్థిక సహాయం..

**తిరుమలాయపాలెం మే 31 (మనం న్యూస్)** మండలంలోని కాకరవాయి గ్రామపంచాయతీలో గత సంవత్సరం నవంబర్ నెల నుండి ఏప్రిల్ నెల2026 వరకు ,"మరణించిన" కుటుంబాలకు 10,000/- రూపాయలను పి ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా అందించే ఈ చిన్న సహాయం కొంతమంది పేద కుటుంబాలలో వెలుగులు నింపుతుందని చేయూతనిస్తుందని రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయలేని పనిని పొంగినేటి శ్రీనివాసరెడ్డి తన పియస్సార్ ట్రస్టు ద్వారా నియోజకవర్గం లో ఏ కుటుంబంలో వ్యక్తి చనిపోయిన తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని ఈ ఆర్థిక సాయం ద్వారా పేదవాడికి సహాయం చేయటంలో ఎప్పుడూ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ముందుంటారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, వనవాసం నరేందర్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ వార్డు మెంబర్ కొత్తపెల్లి ఉష, ప్యాక్స్ మాజీ డైరెక్టర్ గుండాల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్తపెల్లి మల్లయ్య, మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ ,కొత్తపెల్లి నాగన్న, గుండెబోయిన శ్రీశైలం, కొత్తపల్లి సురేష్, గుండాల మహేష్, కొత్తపెల్లి రవి, నల్లగట్టు కిరణ్, నల్లగట్టు ప్రభాకర్, నల్లగట్టు మల్సూరు, నల్లగట్టు నగేష్, దామెర్ల కృష్ణ ,బోర దేవేందర్ గుండెబోయిన అనిల్, దండ లింగయ్య, మోర రమేష్, కొత్తపెల్లి జైల్ కృష్ణ, గంట్ల. రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకులు దోనెపెల్లి వినోద్ కుమార్, మక్కాల.శివశంకర్, వీరబోయిన. జనార్ధన్ పాల్గొన్నారు



# కూసుమంచిలో మంత్రి పొంగులేటి పర్యటనకు జనసంద్రం

### శ్రీ రామలింగేశ్వర స్వామి అభివృద్ధికి ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.3.70 కోట్లు

### గోరీలపాడు తండాలో సీతమ్మ తల్లి జాతరలో ప్రత్యేక పూజలు

### గిరిజన మహిళలతో ఆత్మీయంగా ముచ్చటించిన మంత్రి



**కూసుమంచి, మే 31 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించారు. మంత్రి పర్యటన సందర్భంగా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రం కాంగ్రెస్ జెండాలు, స్వాగత తోరణాలతో కళకళలాడగా, ఎక్కడ చూసినా ప్రజలు, అభిమానులు, నాయకులతో సందడి నెలకొంది. పర్యటనలో భాగంగా మంత్రి కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి (శ్రీ గణపేశ్వరాలయం) లో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ.3.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం గోరీలపాడు తండాలో నిర్వహించిన సత్తు శ్రీ గుడివాళి భవాని (సీతమ్మ తల్లి) జాతరకు హాజరైన మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య మంత్రి పర్యటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతర ప్రాంగణం భక్తుల నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా మంత్రి గిరిజన మహిళలతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. మహిళలు తమ గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హామీ ఇచ్చారు. మంత్రి తమ మధ్యకు వచ్చి ఆప్యాయంగా మాట్లాడటంతో గిరిజన మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రజలతో నేరుగా మమేకమైన మంత్రి స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ఆరా తీశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ కొండా క్రిష్ణవేణి,జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బెల్లంకొండ వెంకన్న, రామాలయం చైర్మన్ రవిందర్ రెడ్డి, కేశవాపురం గ్రామ నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు, బానోతు రవి నాయక్,గోరీలపాడు తండా సర్పంచ్ సరస్వతి,బాసు నాయక్, లచ్చిరెడ్డి, మంచానాయక్, మాజీ సర్పంచ్ చందా నాయక్,జీవన్ నాయక్, బాలాజీ నాయక్,సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి పర్యటనతో కూసుమంచి మండలంలో రాజకీయ, ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొనగా, ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులు స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తించాయి.

# అగ్నికి ఆహుతైన నిమ్మ తోట.. రైతు ఆవేదన



**తిరుమలాయపాలెం మే 31 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామపంచాయతీ శివారు బంధం పల్లి శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. పక్కనే ఉన్న పొలంలో మొక్కజొన్న పంట అవశేషాలను కాల్చేందుకు రైతు నిప్పు పెట్టగా, ఆ మంటలు గాలికి వ్యాపించి సమీపంలోని నిమ్మ తోటను అంటుకున్నాయి. దీంతో ఏడు సంవత్సరాలుగా ఎంతో కష్టపడి పెంచుకున్న నిమ్మ చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. నిమ్మ తోట యజమాని కోడి లింగయ్య తనకు భారీ నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా చెమటోడ్చి పెంచుకున్న తోట కళ్లముందే కాలిపోవడంతో కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైందన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తనకు తగిన నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. అయితే, మొక్కజొన్న అవశేషాలకు నిప్పు పెట్టిన రైతు లు మాత్రం "నేను నా చేనులోనే నిప్పు పెట్టాను, తోట కాలిపోవడానికి నాకేం సంబంధం లేదు" అంటూ బాధ్యతను నిరాకరిస్తున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న కోడి లింగయ్య తన తోటి స్థానికులతో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే నిమ్మ తోటలోని పలు చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే ఆవేదనతో తిరుమలాయపాలెం చేరుకొని పోలీస్ స్టేషన్లో సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు తెలిపినారు. వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటనతో రైతులు పంట అవశేషాలను కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేకపోతే ఇతర రైతులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించినప్పటికీ మండలంలోని రైతులు ప్రతి ఒక్కరూ అధికారులు సూచనలు పాటించాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .

# వివోఏల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

### గ్రామ దీపికల నిరసన దీక్షకు బీఆర్ఎస్ పార్టీ సంఘీభావం

### బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న



**తిరుమలాయపాలెం మే 31 (మనం న్యూస్)** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వివోఏలు చేపట్టిన నిరాహార దీక్షకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్షా శిబిరాన్ని సందర్శించి గ్రామ వివో ఏ లకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భాషబోయిన వీరన్న మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామ వివోఏల న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం గ్రామ వివోఏల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, వారి డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా ఉద్యమిస్తుందని హెచ్చరించారు. గ్రామ దీపికలు నిరసన దీక్షకు గ్రామ దీపికల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న , మాజీ పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ , శుద్ధవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి గారు, గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, బాలాజీ నగర్ తండా సర్పంచ్ బద్రు , పార్టీ నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి పోలెపొంగు వెంకటేశ్వర్లు, పోలెపొంగు రామచంద్రు, వనవాసం వెంకట్ రెడ్డి, పల్లి ప్రణయ్ , పల్లి నవీన్ గోవింద వెంకటేశ్వర్లు వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా పోలిశెట్టి అరుణ మెట్టు స్వరూపు రాణి ఎం స్రవంతి మేకల కృష్ణవేణి బొడ్డు కుసుమ గోపోజి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బడి నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి

**కొణిజర్ల, మే 31 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవకాశాలు అపారంగా ఉంటాయని మరోసారి నిరూపిస్తూ మండల పరిధిలోని సింగరాయపాలెం పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యనభ్యసించిన సిద్ధిక్‌నగర్ గ్రామానికి చెందిన విద్యార్థిని ఆవుల శ్రీజ ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ (×××)లో సీటు సాధించింది. పదో తరగతిలో 574 మార్కులు సాధించిన శ్రీజ తన ప్రతిభతో ఉన్నత విద్యకు అర్హత సాధించి గ్రామానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మీనారాయణ, సింగరాయపాలెం సర్పంచ్ వేము నాగరాజు, ఉపసర్పంచ్ సురభి కృష్ణ, ఎంఈఓ అబ్రహాం ,చైర్‌పర్సన్ జహీదా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు శ్రీజను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్నాయని శ్రీజ విజయం మరోసారి చాటిచెప్పిందని పలువురు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఈ విజయం స్పష్టం చేస్తోందన్నారు.

**ఈ సందర్భంగా విద్యార్థిని ఆవుల శ్రీజ మాట్లాడుతూ......**



ప్రభుత్వ పాఠశాలలో చదవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ నన్ను ప్రోత్సహిస్తూ చదువులో ముందుకు నడిపించారు. నాకు ట్రిపుల్ ఐటీలో సీటు రావడానికి వారి కృషి, మార్గదర్శకత్వమే ప్రధాన కారణం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్య అందుతుందని నా విజయం ద్వారా నిరూపితమైంది. నాపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు జీవితాంతం రుణపడి ఉంటాను" అని తెలిపింది.

**ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.....**



ఆవుల శ్రీజ సాధించిన విజయం మా పాఠశాలకు గర్వకారణం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు ఏ స్థాయికైనా ఎదగగలరని ఈ ఫలితం నిరూపిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు.

**సర్పంచ్ వేము నాగరాజు మాట్లాడుతూ....**



గ్రామానికి చెందిన విద్యార్థిని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విజయమిది. గ్రామంలోని విద్యార్థులంతా శ్రీజను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలి. విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం" అని తెలిపారు. శ్రీజ సాధించిన విజయంతో గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు

**తిరుమలాయపాలెం మే 31 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ తిరుమలాయపాలెం మండల మాజీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి తాతా మధుసూదన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తాతా మధుసూదన్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న , మాజీ పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ చావా



వేణుగోపాల కృష్ణ , శుద్ధవాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి , గోల్ తండా ఉపసర్పంచ్ చందు షేక్, బాలాజీ నగర్ తండా సర్పంచ్ బద్రు , పార్టీ నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి పోలెపొంగు వెంకటేశ్వర్లు, పోలెపొంగు రామచంద్రు, వనవాసం వెంకట్ రెడ్డి, పల్లి ప్రణయ్ , పల్లి నవీన్ బొల్లికొండ రమేష్, మల్లయ్య, బానోత్ రమేష్, అశోక్, శంకరబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

### అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్

**తిరుమలాయపాలెం మే 31 (మనం న్యూస్)** సంక్షేమ పథకాల అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ విఫలమైందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అన్నారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యదర్శివర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ గవర్నమెంట్ పూర్తిగా విఫలం అయిందని ఆయన అన్నారు. ఇస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఒకటి రెండు పదకాలు నమోదు చేసి మిగతా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, 57 సంవత్సరాల నుండి కుటుంబంలో ఒక సభ్యుడికి పెన్షన్ ఇవ్వాలని, ప్రతి గృహిణి కి 2500 ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించాలని, ఖాళీగా




ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రైతు భరోసా విడుదల కాకుండా అన్ని ఒకేసారి ఇవ్వాలని, కూలి బంధు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాధ్యం కానీ హామీల వర్షం కురిపించి ఓట్లు దండుకొని అధికారులకు వచ్చిన తర్వాత ఓటర్లు మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య దాసరి మహేందర్, వశపొంగు వీరన్న, కొత్తపల్లి వెంకన్న, బింగి రమేష్, వేగినాటి మంగతాయారు కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్: తుమ్మల

### కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరరం విజయవంతం

**ఖమ్మం, మే 31(మనం న్యూస్):**

తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని, ఆయన చూపిన సేవా స్ఫూర్తితో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సామాజిక బాధ్యతతో కమ్మ మహాజన సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరింత మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.

ఈ శిబిరంలో కాన్సర్, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, చర్మవ్యాధులు, నేత్ర, స్త్రీరోగ, శిశు, ఈఎన్టీ, యూరాలజీ, న్యూరో తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించారు. అలాగే రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్రే, మామోగ్రామ్ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలకు కాన్సర్ నిర్ధారణ పరీక్షల కోసం అత్యంత విలువైన వాహనాలను, పరికరాలను సంఘం సభ్యులు బత్తినేని ప్రకాష్ సమకూర్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం విజయవంతం కావడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఖమ్మం శాఖ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్, వైద్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు అందించిన సహకారం ప్రశంసనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమం నిర్వహించిన కమ్మ మహాజన సంఘం ప్రతినిధులను మంత్రి అభినందించగా, శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మేయర్ నీరజ, తుమ్మల యుగంధర్ కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, ఉపాధ్యక్షురాలు కర్నాటి రమాదేవి, సహాయ కార్యదర్శి వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, నల్లమల ఆనంద్, మేదరమెట్ల స్వరూపరాణి, డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, కోలేటి నవీన్, నంబూరి ప్రసాద్, తాళ్లూరి మురళీకృష్ణ, బండి రవికుమార్, బతినేని ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

## త్రిబుల్ ఐటీ బాసర్లో సీట్లు సాధించిన మర్లపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు



**మధిర, మే 31 (మనం న్యూస్) :** మధిర మండలం మర్లపాడు ప్రభుత్వ పదో తరగతి చదువుకొని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఎన్. లక్ష్మీ తిరుషారెడ్డి, వి. ఉమాదేవి, పి. జీవిత రెడ్డి లకు త్రిబుల్ ఐటీ బాసర లో సీట్లు సాధించారు. వరుసగా 573, 566, 552 మార్కులు సాధించిన ఈ విద్యార్థినులకు బాసరలో త్రిబుల్ ఐటీ సీట్లు సాధించడం పట్ల వారి కుటుంబ సభ్యులు, పాఠశాల అధ్యాపక బృందం, బంధుమిత్రులు మరియు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఐఐటి బాసర లో సీటు సాధించిన మీనవోలు శ్రీ భాస్కర స్కూల్ విద్యార్థి



**ఎర్రుపాలెం, మే 31 (మనం న్యూస్) :** ప్రకటించిన టీజీర్గుక్ట్ 2026 ఫలితాలలో మీనవోలు,శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థి పింగళి భువనేశ్వర్ రెడ్డి బాసర ఐఐటి (అడ్మిషన్)సీట్ కు అర్హత సాధించినట్లుగా పాఠశాల యాజమాన్యం తెలియ జేసింది ఈ సందర్భంగా సీటు సాధించిన విద్యార్థి కి శ్రీ భాస్కర స్కూల్ కరస్పాండెంట్ శ్రీ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ,పాఠశాల డైరెక్టర్ శ్రీ బి వెంకటేశ్వరావు ప్రిన్సిపల్ వై శ్రీదేవి ఉపాధ్యాయులు అభినందనలు తెలియ జేశారు

## ఘనంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ మహోత్సవం

**ఎరుపాలెం, మే 31 (మనం న్యూస్) :** మండల పరిధిలోని జమలాపురం గ్రామ ఎస్టి కాలనీలో గల సంత్ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ తల్లి ఆలయ నిర్మాణం సంవత్సరం పూర్తయిన సందర్భంగా తండా పెద్దలు సమక్షంలో వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు తండాలోని ప్రతి ఇంటి నుండి సంత్ సేవలాల్ మహారాజ్ కు,మేరెమ్మ అమ్మవారికి నివేదన సమర్పించి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లంబాడీల ఆరాధ్య దైవాలను ధూప దీపాలతో భోగ్ మంటల ద్వారా ప్రారంభమైన పూజ వేడుకలు అమ్మవారి నైవేద్యాలతో పొట్టేలతో కనిక తప్పెట్ల నడుమ అంగరంగ వైభవంగా కొలిచారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు భూక్యా బాలాజీ (కార్భారీ) మూడు బాలాజీ మోతాదు నునావత్ లక్ష్మణుడు,తండా పెద్దలు,లంబాడా సోదరులు యూత్ సభ్యులు కలిసి సంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల సాంప్రదాయా నృత్యాలుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కమిషనర్ సంపత్ కుమార్ ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.



**మధిర, మే 31 (మనం న్యూస్) :** మధిర మున్సిపల్ కమిషనర్ గా మధిర ప్రజలకు తన ఉద్యోగ సేవలు అందించి ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న కమిషనర్ సంపత్ కుమార్ ను కాంగ్రెస్ నాయకులు ఆదివారం మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో తన వంతు పాత్ర మరువలేనిది అని వారి సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తను వెళ్లేచోట మరింత అభివృద్ధికి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర టౌన్ మాజీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనధన్ కుమార్, మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, పాటిబండ్ల సత్యంబాబు, శ్రీనిధి అనిల్ నెహ్రూ, తన్నీరు రామకృష్ణ, సంగమేశ్వర రావు, మల్లెల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంతో పేదల జీవితాల్లో ఆనందం కాంగ్రెస్ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ మధిర మండల మాజీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్



**మధిర, మే 31 (మనం న్యూస్) :** మధిర మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కోటా సుజాత ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా ఆ కార్యక్రమానికి మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, నాగవరపాడు గ్రామ సర్పంచ్ భీమన బోయిన ఈశ్వరమ్మ కలిసి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేదోడు గుడిసెలో ఉండొద్దు, ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నిర్మించుకునేందుకు అవకాశం కల్పించారని అట్టి అవకాశం కల్పించుకున్న ప్రతి ఒక్కరు సొంత ఇంటి కల నెరవేర్చుకునీ లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని ,అలాగే రెండో విడత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని అప్పుడు మరి కొంతమందికి గృహాలు నిర్మించుకునే అవకాశం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు ముచ్చు నరసింహారావు, మోరబోయిన కిషోర్, కోట అచ్చారావు ,దాసరి నారాయణ, మూరబోయిన కృష్ణ, తోక వీరస్వామి, చావలీ శ్రీనివాసరావు, తలసాని హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెట్టెలపాడులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనంజయ్. గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ



**తిరుమలాయపాలెం మే 31 (మనం న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా మాజీ పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలు తెట్టెల పాడు గ్రామం లో ఆదివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ శ్రేణులు, అనుచరులు, గ్రామ ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి తరలివచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బిల్లగిరి ధనుంజయ్ గ్రామ సర్పంచ్ చిర్రా నర్సమ్మ మాట్లాడుతూ, "తాతా మధుసూధన్ కేవలం పదవులకే పరిమితం కాకుండా, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే నిరాడంబర నాయకుడని కొనియాడారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో ఆయన చేస్తున్న కృషి అనన్యసామాన్యమైనదని ప్రశంసించారు. కేసీఆర్, కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పార్టీని నడిపిస్తున్నారని తెలిపారు. ఒక సామాన్య నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన క్రమశిక్షణ, నిబద్ధత యువ నాయకులకు ఆదర్శప్రాయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిర్రా కృష్ణయ్య కల్లుగీత కార్మిక సంఘం మోగుదెబ్బ మండల అధ్యక్షులు రెడ్డి మల్ల నరేందర్ గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ తెలంగాణ ఉద్యమకారుడు గుంటి పుల్లయ్య తొర్రి కొండ వెంకటనారాయణ ఈర్ల మల్లయ్య బిల్లగిరి వెంకటేశ్వర్లు ఎల్లే ఉప్పలయ్య తోడేటి ఐలయ్య వంగూరి మధుబాబు పగిడిపల్లి బాబు నర్సింగ్ వీరన్న పుసులూరి నాగమణి ఈర్ల ఉమా వంగూరి ఉప్పమ్మ పగిడిపల్లి సుమతి ఈర్ల సుభద్ర దొంతగాని నాగరాణి దొండేటి జనార్దన్ తోడేటి నగేష్ మాణిక్యం రాజా తొర్రికొండ శరభయ్య బిల్లగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రూ.5.20 కోట్లతో కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పనులకు శంకుస్థాపన

### సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్, మే 31(మనం న్యూస్)** ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో రూ.5.20 కోట్ల వ్యయంతో పొన్నెకల్లు నుండి కొండాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ లతో కలిసి ఆయన ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులున్నా హామీల అమలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఉపయోగపడుతుందని, కొండాపురం--పొన్నెకల్లు రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేర (రెండు లక్షల రూపాయల వరకు) రైతు రుణమాఫీ చేశామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి బాధ్యత ముగించుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అన్ని రకాల పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని చెప్పారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా అందజేస్తున్నామని తెలిపారు. జూన్ ఒకటి నుంచే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పేదలకు పక్కా గృహాలు అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత మంజూరు ప్రక్రియ జూన్ 1 (సోమవారం) నుంచే ప్రారంభం కానుందని మంత్రి వెల్లడించారు. ఈ విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు, ప్రతి నియోజకవర్గానికి 2 వేల ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే మంజూరైన 4.50 లక్షల ఇళ్లకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో 72 వేల మందికి ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనే 72 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఆర్డీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు

## సేవా పథంలో కృష్ణ – మహేష్ బాబు ఫౌండేషన్

**సత్తుపల్లి టౌన్, మే 31 (మనం న్యూస్) :** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నూతన ట్రెండ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచి, 'సాహస నటుడు'గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నటుడు సూపర్ స్టార్ కృష్ణ. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సినిమాలు, చేసిన మంచి పనులు అభిమానుల గుండెల్లో ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటాయి. మే 31న సూపర్ స్టార్ కృష్ణ 83వ జయంతిని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరిగిన వేడుకలు, సేవా కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఘనంగా నివాళులు – కేక్ కటింగ్: స్థానిక సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో మహేష్ బాబు అభిమాన సంఘాల ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులందరూ ఒకచోటకు చేరి సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చిత్రసీమకు ఆయన చేసిన సేవలను, ఆయనకున్న సాహస గుణాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం అభిమానుల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిరుపేద విద్యార్థినికి అండగా 'కృష్ణ – మహేష్ బాబు ఫౌండేషన్': ఈ జయంతి వేడుకలు కేవలం కేక్ కటింగ్, హంగామాకే పరిమితం కాకుండా, ఒక పవిత్రమైన ఆశయంతో సాగాయి. కృష్ణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, 'సూపర్ స్టార్ కృష్ణ – మహేష్ బాబు ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఒక నిరుపేద విద్యార్థినికి విద్యా సహాయం అందించారు. తల్లిదండ్రులు లేని దురదృష్టకర పరిస్థితిలోనూ చదువుపై ఆసక్తి చూపిస్తున్న 8వ తరగతి విద్యార్థిని శ్రీ శరణ్యను అభిమానులు గుర్తించారు. ఆ బాలిక విద్యాభ్యాసం కుంటుపడకూడదనే ఉద్దేశంతో ఫౌండేషన్ తరఫున ఆమెకు అవసరమైన పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను అందజేశారు. అంతేకాకుండా, ఆమె పాఠశాల విద్యాభ్యాసానికి కావలసిన పూర్తి ఫీజును కూడా ఫౌండేషన్ తరఫున చెల్లించి, ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. "సమాజ సేవ చేయడంలో, ముఖ్యంగా నిరుపేద విద్యార్థులకు విద్యా సహాయం అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో సూపర్ స్టార్ కృష్ణ, ఆయన సుపుత్రుడు మహేష్ బాబు ఎల్లప్పుడూ ముందుంటారు.






వారి ఆశయాలకు అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టాం" అని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమా హీరోలను కేవలం తెరపైనే కాకుండా, నిజ జీవితంలోనూ వారు చేసే మంచి పనులను స్ఫూర్తిగా తీసుకుని అభిమానులు ఇలాంటి సామాజిక బాధ్యతాయుతమైన పనులు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మహేష్ బాబు అభిమాన సంఘ నాయకులు కోటమర్తి వెంకటేశ్వరరావు, రాంబాబు, శ్రీరామమూర్తి, చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులు ముఖ్య భూమిక పోషించారు. అలాగే విజయవాడ నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన మహేష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు సారథి, రబ్బాని ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ శరణ్యకు సహాయాన్ని అందజేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఫౌండేషన్ సభ్యులు, కృష్ణ–మహేష్ బాబు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సినిమా తారల పుట్టినరోజులు, జయంతి వేడుకల సందర్భాలలో దుబారా ఖర్చులకు పోకుండా, సమాజంలో ఉన్న నిరుపేదలకు, అనాథ పిల్లల చదువులకు సహాయం చేయడం ఎంతో అభినందనీయం. సత్తుపల్లి మహేష్ బాబు అభిమానులు, కృష్ణ–మహేష్ బాబు ఫౌండేషన్ సంయుక్తంగా చేసిన ఈ విద్యా సహాయం మరికొందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలకు ఈ సేవా కార్యక్రమం ఒక నిజమైన, అర్థవంతమైన నివాళిగా నిలిచింది.


# సాయి స్ఫూర్తి డి.ఎ.వి స్కూల్‌లో ముగిసిన ఎన్‌సిసి శిక్షణ

### ముగింపు వేడుకల్లో పాల్గొన్న 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే. భద్ర


### శిక్షణ పూర్తి చేసుకున్న 750 మంది క్యాడెట్లు

**సత్తుపల్లి టౌన్, మే 31 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం, బి.గంగారం గ్రామంలోని సాయి స్ఫూర్తి డి.ఎ.వి. పాఠశాల నందు తెలంగాణ 11వ బెటాలియన్ (ఖమ్మం) ఆధ్వర్యంలో గత 10 రోజులుగా (ఈ నెల 21 నుండి 30 వరకు) నిర్వహించిన ఎస్.సి.సి క్యాడెట్ల ప్రత్యేక శిక్షణా శిబిరం శనివారంతో ఘనంగా ముగిసింది. 11వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే. భద్ర పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 750 మంది క్యాడెట్లు అత్యంత ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్నారు. అనేక అంశాలపై ప్రత్యేక అవగాహన: ఈ 10 రోజుల శిక్షణలో భాగంగా క్యాడెట్లకు డ్రిల్, తుపాకీ కాల్చడం (ఫైరింగ్), మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ లతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్), సీపీఆర్ విధానాలపై అవగాహన కల్పించారు. అలాగే సమాజంలో ఎదురయ్యే అగ్ని ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రత్యేక తరగతులు నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక సేవ మరియు విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

**ఎన్ సి సి తో ఉజ్వల భవిష్యత్తు -- కల్నల్ ఎస్.కే. భద్ర:**
ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే. భద్ర మాట్లాడుతూ.. దేశభక్తి, జాతీయతాభావాలు గల పౌరులే దేశ భవిష్యత్తును ప్రగతి పథంలో నడిపిస్తారని, అందుకే ప్రతి విద్యార్థికి ఎన్.సి.సి శిక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రతిభ ఆధారంగా 'ఎ', 'బి', 'సి' సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు. ఎన్ సి సి సర్టిఫికెట్లు ఉన్న వారికి దేశ రక్షణ రంగాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లలో ప్రవేశం సులభం అవుతుందన్నారు. ముఖ్యంగా 'సీ' సర్టిఫికెట్ సాధించిన వారికి రాత



పరీక్ష లేకుండానే (స్పెషల్ ఎంట్రీ) ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, అలాగే రాష్ట్ర పోలీస్ ఉద్యోగాల్లో వెయిటేజ్ మార్కులు, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత చదువుల్లో ప్రత్యేక రిజర్వేషన్ లభిస్తుందని వివరించారు. ఈ శిబిరం విద్యార్థులలో క్రమశిక్షణ, ఆత్మ?శ్వాసం, జట్టు తత్వాన్ని పెంచి వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. శిక్షణ ముగిసిన అనంతరం పలువురు క్యాడెట్లు మాట్లాడుతూ.. "ఈ 10 రోజుల శిక్షణ మాలో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఒక సమర్థుడైన సైనికుడు దేశ రక్షణ కోసం ఎంత కఠినమైన శిక్షణ తీసుకుంటాడో ఈ శిబిరం ద్వారా మాకు ప్రాక్టికల్‌గా అర్థమైంది. ఫైరింగ్, సీపీఆర్, విపత్తు నిర్వహణ వంటి ఎన్నో విషయాలపై చక్కటి అవగాహన ఏర్పడింది" అని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ క్యాంప్ విజయవంతం కావడానికి సహకరించిన స్కూల్, కళాశాల యజమాన్యాలకు కమాండింగ్ ఆఫీసర్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ ఉమ్మడి శిక్షణా శిబిరాన్ని అద్భుతంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు పాఠశాల ప్రిన్సిపల్ తణుకు శేష సాయి శ్రీ, ఉపాధ్యాయ సిబ్బందిని, సి.టి.ఒ కె.కుమారస్వామిని సాయి స్ఫూర్తి హానరరీ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, డి.ఎ.వి తెలంగాణ జోన్–ఎ రీజనల్ ఆఫీసర్ జి.ఆర్.కె. ప్రసాద్, సాయి స్ఫూర్తి కాలేజ్ చైర్మన్ దాసరి ప్రభాకర్ రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధి బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపాల్ శేష రత్న కుమారి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



మనం




సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ




# తల్లాడ హైస్కూల్లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

### 1.20 లక్షలతో సరస్వతిదేవి విగ్రహం, గ్రిల్స్ ఏర్పాటు..

**తల్లాడ, మే 31 (మనం న్యూస్):** తల్లాడలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992బి 93 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని బాగోగులను అడిగి తెలుసుకుని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ కుటుంబ సమేతంగా హాజరై ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా స్టేజీపై తమ అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. పాఠశాలలో తమకు గుర్తుగా 1.20 లక్షలతో సరస్వతి దేవి విగ్రహాన్ని, గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ నగదు వేసుకొని తమకు గుర్తుగా చదువుల తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకటరెడ్డి, కిషోర్, కృష్ణయ్య, హైమావతి, తిరుపతిరావు, పూర్వ విద్యార్థులు కళ్యాణి మెడికల్ అధినేత వేములపల్లి నరసింహారావు, చిత్తలూరి నరసింహారావు, రాయల సురేష్, రామకృష్ణ, ప్రసాద్, అనుమోలు సర్వేశ్వరరావు, ఉష, కవిత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# శీలం చెన్నమ్మకు నివాళులర్పించిన బీవీ రాఘవులు..

**తల్లాడ, మే 31 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాతృమూర్తి శీలం చెన్నమ్మ ఇటీవల మరణించారు. ఆమె సంస్మరణ సభ ఆదివారం కుర్నవల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి పద్మ మెరుగు రమణ, ఎర్ర శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ మడుపల్లి గోపాలరావు తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, కట్టా దర్గయ్య, ఐలూరి రామిరెడ్డి, ఐలూరి వెంకట సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## పోలీసు సేవా ప్రస్థానానికి గౌరవ వందనం

**- పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులను సత్కరించిన పోలీసు శాఖ**



**కొత్తగూడెం క్రైమ్, మే 31 (మనం న్యూస్):** పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లకు జిల్లా పోలీసు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వచ్చి విధులు నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్లు కొదిరిపాక సత్యనారాయణ, జెడల సాధయ్యలు తమ 38 ఏళ్ల సుదీర్ఘ పోలీసు సేవలను పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించిన ఈ అధికారులు తమ విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం సభ్యులు, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గుట్టం సౌందర్య కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్




**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** హల్లెల్ మ్యాజిక్ స్కూల్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 2వ తేదీన హైదరాబాద్ లో ని జొరాస్ట్రియన్ క్లబ్ లో 777 మంది తో నిర్వహించిన సామూహిక కీబోర్డ్ వాయిద్య కార్యక్రమం నిర్వహించారు. పాల్వంచ కి చెందిన గుట్టం సౌందర్య గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. గచ్చిబౌలి లోని విక్టరీ ఆడిటోరియంలో (శుక్రవారం) మే 29న జరిగిన కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకులు పాస్టర్ అగస్టీన్ దండింగి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**పాల్వంచ/ములకలపల్లి, మే 31(మనం న్యూస్):** ములకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి తిమ్మంపేట గ్రామ శివారులలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. 9మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ 1 లక్ష 9వేల 450, 2 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ములకలపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## రామవరం సింగరేణి డిస్పెన్సరీని మూసేస్తారా...?

**- మూసివేసే కుట్రలను మానుకోవాలని సూచన**

**- వైద్యులను నియమించి డిస్పెన్సరీని కొనసాగించాలి**



**కొత్తగూడెం సింగరేణి, మే31(మనం న్యూస్):**
సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరంలో కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గతంలో రామవరం ప్రాంతంలో ఏర్పాటు చేసిన సింగరేణి డిస్పెన్సరీని మూసేస్తారనే ప్రచారం జరగడంతో కొందరు యూనియన్ నాయకులు అప్రమత్తమై డిస్పెన్సరీని మూసివేస్తే పోరాటాలు చేస్తామని హెచ్చరికలు సైతం చేయడం జరిగింది. గతంలో ఇక్కడి వైద్యశాలలో వైద్యులతో పాటు సిబ్బందితో సేవలు నడిచేవి. అయితే కాలక్రమేనా వైద్యులు స్టాఫ్ తగ్గిపోవడంతో ఈ డిస్పెన్సరీలో అరకొర వైద్య సేవలు అందేవి. పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ఈ డిస్పెన్సరీలో 24 గంటలు వైద్యుడు అందుబాటులో ఉండే విధంగా సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని పలు యూనియన్ నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. కానీ వైద్య సిబ్బందిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారంటూ కొంతమంది మాజీ కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రామవరం సింగరేణి డిస్పెన్సరీని మూసేస్తారనే ప్రచారం జరగడంతో కార్మికులు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది.

మూసివేత కుట్రను యాజమాన్యం విరమించుకోవాలి..

రామవరం డిస్పెన్సర్ వైదేశాలలో వైద్యుల నియామకం చేపట్టకుండా ఆస్పత్రిని మూసి వేయడానికి కుట్రలు చేయడం సహించరానిదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి వంగా వెంకట్ మండిపడ్డారు. స్టాఫ్ లేరనే సాకుతో వందలాది కార్మిక కుటుంబాల ఆరోగ్యంతో ఆటలాడొద్దని హెచ్చరించారు. ఆస్పత్రిని తక్షణమే పునరుద్ధరించి పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. ఉన్న ఆస్పత్రిని మూసివేయడం వల్ల స్థానిక కార్మిక కుటుంబాలు చిన్నపాటి వైద్య సేవలకు సైతం సుదూర ప్రాంతంలోని ప్రధాన వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి ఆర్థికంగా శారీరకంగా తీవ్ర భారంగా మారుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం మొండివైఖరి వీడి తక్షణమే ఇక్కడ వైద్యులను సిబ్బందిని నియమించి ఆస్పత్రిని యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో కార్మికుల పక్షాన పోరుబాట పడతామని ఆయన హెచ్చరించారు.

## బీఆర్ఎస్ కమిటీలు ఎప్పుడు..?

**- ఎదురుచూస్తున్న ఆశావహులు**

**- జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి వరించునో**

**- మండల పట్టణ కమిటీలకు పోటీ**



**కొత్తగూడెం, మే 31(మనం న్యూస్):**
భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) కమిటీలు ఎప్పుడా అంటూ ఆశవాహులు ఎదురుచూస్తున్నారు. గత కమిటీలు రద్దయి నెలలు గడుస్తున్న కొత్త కమిటీలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం అవుతుండడం వల్ల ఆశావహులలో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా భద్రాద్రి జిల్లా అధ్యక్ష పదవిని పార్టీలోని కొంతమంది ఆశిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవికి దమ్మున్న నాయకుడిని నియమించేందుకు బీఆర్ఎస్ అధిష్టానం చర్చ్ చేస్తున్నట్లుగా గులాబీ దళములోని కొంతమంది అభిమానులు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఇక ఇది ఇలా ఉంటే కొత్తగూడెం పట్టణ మండల కమిటీల ఏర్పాటు విషయంలో పదవులను దక్కించుకునేందుకు మరి కొంతమంది ఆశావాహులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. పదవుల విషయంలో ఆశావహులు ఇప్పటినుండే చక్రం తిప్పుతున్నట్లుగా ప్రచారం లేకపోలేదు.

కొత్త కమిటీలు ఎప్పుడు..?

గులాబీ దళంలోని కొత్త కమిటీలు ఎప్పుడు అంటూ పలువురు అభిమానులు ప్రధాన సెంటర్లలో చర్చించుకుంటున్నారు. భద్రాద్రి జిల్లాకు పార్టీకి పెద్ద దిక్కు నాయకత్వం లేకపోవడం వల్ల కొంత మంది అసంతృప్తితో ఇతర పార్టీలవైపు చూస్తున్నట్లుగా సామాజిక కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. గత ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం వల్ల ఈ ప్రాంతంలో అప్పటినుండి ఇప్పటివరకు పార్టీకి పెద్దదిక్కు లేని కారణంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీకి పెద్దది కు లాంటి వ్యక్తి ఉన్నప్పుడే స్థానికంగా పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా అధిష్టానం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిమాన వర్గం పేర్కొంటుంది.

**జిల్లా అధ్యక్ష పదవికి పావులు కదుపుతున్న సీనియర్ నాయకులు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష పదవికి గులాబీ పార్టీలోని కొంతమంది సీనియర్ నాయకులు పావులు కదుపుతున్నారు. అధ్యక్ష పగ్గాలు తమకి ఇస్తే పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని సీనియర్లు అధిష్టానం పెద్దల వద్ద వాపోతున్నట్లుగా సమాచారం. చరిష్మా ఉన్న నాయకుడికి జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గులాబీ పార్టీకి తిరుగుండదని సీనియర్ నాయకులలో కొందరు తమ అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తపరుస్తున్నారు.

## గట్టాయిగూడెంలో విషాదం..

**- కేటీపీయస్ ఉద్యోగి దుర్మరణం**

**- మూడు రోజుల క్రితమే మృతి చెందినట్లు అనుమానం**

**- ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు..**

**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** గట్టాయిగూడెంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేటీపీయస్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న మీసాల సునీల్ తన నివాసంలో మృతదేహంగా కనిపించాడు. ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం ఉబ్బిపోయిన స్థితిలో ఉండటంతో.. సునీల్ మూడు రోజుల క్రితమే మృతి చెందినట్లు భావిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఉద్యమ జ్యోతి ఆరలేదు...

## కాసాని ఐలయ్య స్ఫూర్తితో ముందుకు సాగుతామన్న ప్రజలు

**– పోరాట యోధుడికి ప్రజల ఘన నివాళి...**

**సుజాతనగర్‌లో జనవాహిని**

**సుజాతనగర్, మే 31 (మనం న్యూస్) :** ప్రజా ఉద్యమాల నిర్మాణకర్త, ఇళ్ల స్థలాల పోరాట యోధుడు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కాసాని ఐలయ్య స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమం సుజాతనగర్ మండల కేంద్రంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు పరిసర మండలాలైన చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు, ఏనుకూరు తదితర ప్రాంతాల నుంచి వేలాదిగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువకులు తరలివచ్చి తమ అభిమాన నాయకుడికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమ ప్రాంగణం ఎర్రజెండాలతో కళకళలాడగా, “కామ్రేడ్ కాసాని ఐలయ్య అమర్ హై”, “ప్రజా పోరాటాల స్ఫూర్తి చిరంజీవి” వంటి నినాదాలతో ప్రాంతమంతా మార్మోగింది. ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళు లర్పించారు. అనంతరం స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడు వక్తలు మాట్లాడుతూ కాసాని ఐలయ్య ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజల మధ్యే జీవించిన ఉద్యమకారుడని కొనియాడారు. గ్రామీణ పేదలు, భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలను తన సమస్యలుగా భావించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని, వేలాది కుటుంబాలకు ఆశ్రయం కల్పించేందుకు నిరంతరం శ్రమించారని పేర్కొన్నారు. సుజాతనగర్ ప్రాంత అభివృద్ధి, పేదల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.

**పోరాట మార్గమే నిజమైన నివాళి**

భౌతికంగా కాసాని ఐలయ్య మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, ఆలోచనలు, పోరాట స్ఫూర్తి నేటికీ ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కార్మికుల సమస్యలు వంటి అంశాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల పక్షాన నిరంతరం నిలబడటం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటమే కాసాని ఐలయ్యకు నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు.

**యువతకు ఆదర్శంగా ఐలయ్య జీవితం**

నేటి యువత ప్రజా సమస్యలపై స్పందించి సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఉద్యమాల ద్వారానే



సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, కాసాని ఐలయ్య జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు ఐక్యంగా పోరాడి సమాన హక్కుల సాధన కోసం కృషి చేయాలని సూచించారు.

**భారీ ఎత్తున హాజరైన నాయకులు**

ఈ కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు యం. సాయిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి. వెంకట్, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు, సీపీఎం భద్రాద్రి జిల్లా కార్యదర్శి ముచ్చా వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు కున్నోత్ ధర్మా, 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, వీర్ల రమేష్, కాత్రాల తిరుపతిరావు, బచ్చలకూర శ్రీను, నల్లగొపు పుల్లయ్య, గండమాల భాస్కర్, కొండే కృష్ణ, వీర్ల సత్యం, వీర్ల మల్లేష్, లిక్కి నాగరాజు, చింతలపూడి సాయి, చీమట వెంకటేష్, ఉడుగుల శ్రీకాంత్, మద్దెలా శ్రీలక్ష్మి, చింతలపూడి కృష్ణ, నాగరత్నమ్మ, కోరుబోయిన నాగేశ్వరరావు, చింతాల శ్రీను తదితర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

**ముగింపు :** కాసాని ఐలయ్య ఆశయాలు ప్రతి ఇంట్లో, ప్రతి ఉద్యమంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని, ఆయన చూపిన పోరాట బాటలోనే ముందుకు సాగుతామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేస్తూ ఆయన కలల సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సభలో పాల్గొన్నవారు సంకల్పం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణపై మాలల రౌండ్ టేబుల్ సమావేశం

**– తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల కన్వీనర్ దాసరి రమేష్**

**చుంచుపల్లి, మే 31(మనం న్యూస్) :** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన మాలల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ ఉపవర్గీకరణ, రోస్టర్ విధానం, చేవెళ్ల డిక్లరేషన్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఫర్ మాల కన్వీనర్ దాసరి రమేష్ పాల్గొని మాలలకు జరుగుతున్న అన్యాయాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, బీఆర్‌ఎస్ సహా పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. సమావేశంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, మాల సంఘాల జేఏసీ హైదరాబాద్ అధ్యక్షుడు బేర కిషన్, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు మాదాసు శ్రీకాంత్, ప్రముఖ గాయకుడు గోరేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్సీ ఉపవర్గీకరణ విధానం సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని



అభిప్రాయపడ్డారు. ఎస్సీల అభివృద్ధి కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండాలని సూచించారు. రోస్టర్ విధానంలో మాలలకు 20లోపు రోస్టర్ పాయింట్లు కేటాయించకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.అలాగే, మాలలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాల సంఘాల నాయకులు ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌లోని హామీలను అమలు చేసి మాలలకు న్యాయం చేయాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులను కోరారు.సమావేశంలో పాల్గొన్న మాల సంఘాల నాయకులు మాలల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా న్యాయపోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

# పెద్దమ్మ తల్లి గుడికి భక్తుల తాకిడి

## వైభవంగా “చండీహోమం”

**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** కేశవాపురం – జగన్నాధపురం శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు పౌర్ణమిని పురస్కరించుకొని “చండీహోమం” దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో ఆదివారం నిర్వహించారు. ముందుగా మేళతాళాలు, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 28 మంది దంపతులు పాల్గొన్నారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేదపండితులు హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందించారు. అనంతరం చండీహోమంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొన్నారు. అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు.

# హెల్త్ కార్డులు పై ఎలాం విధి విధానాలు లేవు

**– ఉద్యోగుల మే నెల జీతాల నుండి 1.5% తగ్గింపుపై ఖండన**

**– యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు**

**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** పాల్వంచ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెశీపాటి వెంకటేశ్వర్లు పాల్గొని, మాట్లాడుతూ.. ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు కాలేదు. హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరింది లేదు. ప్యాకేజి రేట్లు నిర్ణయించలేదు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వనేలేదు. ఈహెచ్‌ఎస్ చందా 1.5% మినహాయింపు పై జిఒ ఇవ్వలేదు. కానీ, ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్‌ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండించింది. విధివిధానాల గురించి అడిగితే ఆరోగ్య శాఖ ఇస్తుందని సమాధానం చెప్పిన ఆర్థిక శాఖ అధికారులు ఆ విధివిధానాలు లేకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో ఈరోజు వరకు నమోదు చేయాలని గడువు విధించి, నిన్నటిదాకా వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారు. వివరాలు పూర్తిగా కూడా తీసుకోనే లేదు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలి. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారు. ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదు. నిజానికి ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయి. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో.. అందుకు తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలివేయాలని టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి జి హరి సింగ్, ఉపాధ్యక్షులు ఏ విజయ భాస్కర్ సత్య శ్రీ, అంబికా జాదవ్, ఎం రాజులు, టి వెంకన్న, వి టి ఆర్ మోహన్ రావు, బి మంగీలాల్, సమ్మయ్య, టి బాలు, తదితరులు పాల్గొన్నారు.

మనం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

# ఓపెన్ స్కూల్ ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ అభ్యాసకుల అద్భుత ప్రతిభ

**– అభ్యాసకుల భవిష్యత్తుకు కొత్త బాటలు**

**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** శనివారం ప్రకటించిన తెలంగాణ ఓపెన్ స్కూల్ ఫలితాలలో మున్సిపల్ పరిధిలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ స్టడీ సెంటర్ అభ్యాసకులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఏ ఐ కోఆర్డినేటర్ జి.భాస్కర్ రావు మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్ విద్యా విధానం ద్వారా అభ్యాసకులు తమ విద్యా లక్ష్యాలను చేరుకుంటూ ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేస్తున్నట్లు ఈ ఫలితాలు నిరూపించాయని అన్నారు. తమ సెంటర్ నుండి పరీక్షలు రాసిన అభ్యాసకులలో పదవ తరగతిలో 74 శాతం మంది, ఇంటర్మీడియట్ లో 81 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ మార్కులు సాధించిన అభ్యాసకుల వివరాలను తెలియజేస్తూ.. ఇంటర్మీడియట్ ఇంగ్లీషులో భుక్యా లహరి 92, తెలుగులో కుంజా మహేశ్వరి 83, ఎకనామిక్స్ లో కుంజ సునీత 94, రాజనీతి శాస్త్రంలో వనపల్లి పూజిత 86, కామర్స్ లో గుంటి మహేశ్వరి 88 మరియు చరిత్రలో బాణోతు జయశ్రీ 84 మార్కులు, పదవ తరగతి ఇంగ్లీషులో కంసాని తేజస్విని 91, తెలుగులో సల్తాని నాగమణి 95, గృహ విజ్ఞాన శాస్త్రంలో 95 మార్కులు, బోడ భద్రమ్మ, ఎస్కే ఫరీదా భారతీయ సంస్కృతి మరియు వారసత్వంలో 87 మరియు బోడ భద్రమ్మ సాంఘిక శాస్త్రంలో 73 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ విశేష ఫలితాలు చదువుపై ఆసక్తి ఉండి చదువు మధ్యలో మానేసిన వారికి గొప్ప స్ఫూర్తిని ఇస్తాయని, వారు కూడా ఓపెన్ స్కూల్ విద్యా విధానం ద్వారా తమ కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. విజయానికి కారకులైన అభ్యాసకులు, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.



# చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ కు విశిష్ట గుర్తింపు

**– రాష్ట్రస్థాయి బెస్ట్ ట్రైబల్ అచ్చీవర్ అవార్డు**
**-- 2026 పురస్కారం**




**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** జనజాతీయ గరిమా ఉత్సవ్ 2026 కార్యక్రమంలో భాగంగా పాల్వంచ చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ కు విశిష్ట గుర్తింపు లభించింది. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు, ప్రముఖ వైద్యులు ఎస్ సోమరాజు దొరకు బెస్ట్ ట్రైబల్ అచ్చీవర్ అవార్డు -- 2026 పురస్కారం లభించింది.
చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ సంస్థ స్థాపించిన 18 నెలల కాలం లోనే తెలంగాణ రాష్ట్రస్థాయి గౌరవాన్ని దక్కించుకుంది. ఆర్గానిక్ మరియు నాచురల్ ఉత్పత్తుల సేకరణ మరియు తయారీ రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారానే ఈ అరుదైన పురస్కారం లభించిందని సంస్థ నిర్వహకులు డాక్టర్ ఎస్ సోమరాజు దొర తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. నాణ్యమైన వస్తువులు తయారు చేస్తున్న చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రయర్స్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**– నూతన డివిజన్లలో కాంగ్రెస్ కమిటీలు**
**– కొత్వాల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం**



**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కమిటీలు విధిగా ప్రభుత్వ పథకాలను ఇంటింటా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ కమిటీల సమావేశంలో భాగంగా ఆదివారం 6వ డివిజన్ (ఇందిరా కాలనీ), 46వ డివిజన్ (పాత పాల్వంచ) లలో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, కాంగ్రెస్ శ్రేణులు ఈ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు.
మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కొత్వాల
పాల్వంచ పట్టణానికి చెందిన నాలుగు సర్వే నెంబర్లు 817, 999, 444, 727 సర్వే నెంబర్లలో క్రమబద్ధీకరణ లేక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా.. ఆయన వెంటనే స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సర్వే నెంబర్లు సర్వే ప్రక్రియ మొదలుపెట్టడాన్ని హర్షిస్తూ కొత్వాల ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు కొత్వాల స్వగృహంలో మంత్రి పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, డాక్టర్ బీఎస్ రావు, రైల్వే బోర్డు మెంబెర్ వై శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నూకల రంగారావు, నరహరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, మహీపతి రామలింగం, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, నరిగె సుజాత, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ముత్యాల కోటేశ్వరరావు, షేక్ ఖాజామియా, సయ్యద్ వజీర్, పాశం నాసరయ్య, చిన్న పండు, బూసి శ్రీను, మసనం శరత్, ధర్మరాజుల రమేష్, దేశబోయిన వెంకటేశ్వర్లు, బర్ల పాపారావు, మంగ్యా, అగ్నిమండలం భాస్కర్, కరుకుల సతీష్, నిమ్మల పురుషోత్తమ్, గడదాసి వెంకట్, నాగరాజు, బండారి తేజ, బొందిలా బాలు, తిరుమలరావు, అక్కల రాంబాబు, యాటా నాని, ముదిగొండ వెంకన్న, రాఖ యాకుబ్, అస్మత్ అలీ, యాకుబ్, నజీర్, లక్ష్మణ్, కట్టా శ్రీను, పాశం నర్సింహారావు, చిన్నంశెట్టి హరి, చిన్నంశెట్టి మోహన్, ముత్యాల సతీష్, లోగాని రామారావు, లోగాని రామకృష్ణ, చింతలచెర్వు రమేష్, అజిత్, సైదులు, నాగ, రావూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట డీఎఫ్ఓగా దామోదర్ రెడ్డి బదిలీ

**– అటవీ సంరక్షణతో పాటు ప్రజా శ్రేయస్సు కాంక్షించాలి**
**– వీడ్కోలు సమావేశంలో వక్తలు**



**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** పాల్వంచ టెరిటోరియల్ అటవీ అభివృద్ధి అధికారి ( ఎఫ్డిఓ) గా ఇప్పటివరకు ఇక్కడ కొనసాగిన కోట దామోదర్ రెడ్డి పదోన్నతి పై సూర్యాపేటకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదివారం ఉద్యోగులు, స్థానికులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎఫ్డిఓ సేవలను నెమరు వేసుకున్నారు. అటవీ సంరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేశారని వక్తలు పేర్కొన్నారు. బదిలీపర్వం ప్రతి ఉద్యోగికి సర్వసాధారణమన్నారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే చిరస్థాయి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. పాల్వంచ డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ గా అంకితభావంతో అద్భుత సేవలు అందించి, ఉన్నత స్థాయి పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా వీడ్కోలు పలుకుతూ.. సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధి అధికారులు, ఉద్యోగులు, జీ ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, కోరేం రమేష్ లు పాల్గొన్నారు.

# రైతు డిస్కమ్‌లో నిర్మాణ కార్మికులనే విధుల్లోకి తీసుకోవాలి

**– లోకల్ ఎలక్ట్రీషియన్ నియామకాన్ని విరమించాలి**
**– ప్రభుత్వం పునరాలోచించాలి : రవూఫ్**



**పాల్వంచ, మే 31(మనం న్యూస్):** ప్రభుత్వం ప్రకటించిన రైతు డిస్కంలో ఆరవ దశ నిర్మాణ కార్మికులతో పాటు ఐడి కలిగిన వారిని లోకల్ ఎలక్ట్రీషియన్ గా విధుల్లోకి తీసుకోవాలని ఆరవ దశ నిర్మాణ కార్మిక సంఘ నేతలు రవూఫ్, రెహమాన్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. టీజీ జెన్కో/కేటీపీఎస్ లో మిగిలిపోయిన కార్మికులు చాలా మంది ఉన్నారు. 6వ దశ లో నిర్మాణ కార్మికులు, ఐడి నంబర్స్ కార్మికులు 350 మంది ఉన్నారు. మాకు అవకాశం ఇవ్వకుండా బయట వారికి ఏ విధంగా అవకాశం కల్పిస్తారు. మాజి సీఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు అప్పట్లో కార్మికులకు హామీ ఇచ్చారు. 2018 మాకు ఆర్టిజన్స్ రావాల్సింది. కేటీపీఎస్ లో మిగిలిపోయిన కార్మికులకు ఆర్టిజన్స్ ఇవ్వకుండా ఎందుకు ఆపుతున్నారని ప్రశ్నించారు.
6వ దశ నిర్మాణ కార్మికులకు, ఐడి నంబర్స్ కార్మికులు 350 మందికి ఆర్టిజన్స్ అవకాశం కల్పించాలని ఆరవ దశ నిర్మాణ కార్మిక సంఘ నేతలు ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి, తెలంగాణ జెన్కో యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

# కనుల పండుగగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం





**దమ్మపేట, మే 31: (మనం న్యూస్ ):** దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఆలయం మొత్తం గోవింద నామస్మరణలతో మారుమ్రోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కళ్యాణ మహోత్సవాన్ని రామకృష్ణ చార్యులు, అఖిల్ కుమారాచార్యులు, రాఘవాచార్యులు, రంగరాజ మన్నర్, వాసు తదితరులు వేద మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక , పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ మహోత్సవంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నస మారాధన నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తి భావంతో స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

**దమ్మపేట, మే 31(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట పట్టణంలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జరిగిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026-2028 ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన నా మిత్రుడు కంచర్ల భాస్కరరావు, కార్యదర్శి తడికమళ్ళ చంద్రశేఖర్ కోశాధికారి ఉప్పల పవన్ కుమార్,లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల భాస్కర్ రావు,ని శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచం ద్రస్వామి వారి మెమంటోను అందజేశారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ వ్యాపారస్తుల సంక్షేమం కోసం, పట్టణ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ద్వారాక తిరుమల దేవస్థానం బోర్డు సభ్యులు గద్దమణుగు రవి కుమార్,మాజీ జడ్పీటీసీ అంకిత



మల్లికార్జున రావు,సంకా ప్రసాద్, సుంకవల్లి వీరభదరావు,పుల్లయ్య, కాసాని చంద్రమోహన్,మొటూరి మోహన్, మాజీ సర్పంచ్ బైటి రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ

**వేంసూరు, మే 31, (మనం న్యూస్)** వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ రాయల సత్యం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా గ్రామంలోని రజక సోదరులు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు కలిసికట్టుగా చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా రాయల సత్యం మాట్లాడుతూ దొరల పెత్తందారీకి, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలబడి అన్యాయానికి తలవంచేది లేదు అని చరిత్రలో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహా వీరనారి చాకలి ఐలమ్మ తన కుటుంబం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నా, తన పోరాటాన్ని ఆపలేదు అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నింపి, అణగారిన ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన యోధురాలు అన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి సామాజిక న్యాయ పోరాటాల వరకు ప్రతి అడుగులోనూ చాకలి ఐలమ్మ స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అందుకే ఆమెను కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితం చేయకుండా తెలంగాణ జాతి గర్వంగా గుర్తించాలి అన్నారు. ప్రభుత్వం చాకలి ఐలమ్మ సేవలను మరింత ఘనంగా గుర్తించి, ఆమె పేరును ఒక జిల్లాకు నామకరణం చేయాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామ గ్రామాన చాకలి ఐలమ్మ విగ్రహాలు నెలకొల్పి యువతకు ఆమె పోరాట చరిత్రను తెలియజేయాలి అన్నారు. నేటి యువత చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు బానోతు విజయ్, డాక్టర్ పెద్ది రాజు, మంద శివ, సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంఘాల అధ్యక్షులు



కోమటి తిరుమలరావు, రాయల రిషి, రాయల వెంకటేశ్వరావు, పాలకొల్లు శ్రీనివాస్ రావు, ఎదుళ్ళ మురళి,రవి కుమార్, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మనం



# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## గ్రామ దీపికలకు మద్దతు ప్రకటించిన గాయత్రి ఆసుపత్రి డాక్టర్లు



**దమ్మపేట,మే 31(మనం న్యూస్) :** నిరవదిక సమ్మె10వ రోజుకు చేరిన సందర్భంగా గ్రామ దీపికలకు మద్దతుగా గాయత్రి హాస్పిటల్ తరుపున గ్రామ దీపికలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ మౌనిక,(గైనకాలజిస్ట్) డాక్టర్ సాయి కృష్ణ,హాస్పిటల్ యాజమాన్యం. షేక్ అజీమ్,విజయ్,రఫీ మధు,పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మే 31(మనం న్యూస్) :** దమ్మపేట అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన శ్రీశ్రీనివాస కల్యాణ మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం చిన్నగొల్లగూడెం గ్రామంలో మచ్చల వెంకటేష్,మనవడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. వారితో జలగం వాసు,సర్పంచ్ యాట్ల రామ్ దాస్, గాజునోయిన యేసుబాబు,ఉప సర్పంచ్ ముత్తిన రామకృష్ణ,రూపా రాంబాబు,మేడి వెంకటరావు, మేకల వెంకటేశ్వరరావు,వాసం పండు,చిక్కాల రవీందర్,తోట శ్రీను,పకిరం అశోక్,మూర్తి, శ్రీనివాస్ రావు,తదితరులు ఉన్నారు.

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట,మే 31 (మనం న్యూస్ ) :** అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వర రావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష ,కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. మాజీ అధ్యక్షులు సంక ప్రసాద్,నూతన అధ్యక్షులు కంచర్ల భాస్కర్ రావు,కార్యదర్శి తడికమల్ల చంద్ర శేఖర్,కోశాధికారి ఉప్పల పవన్ కుమార్, ఉపాధ్య క్షులు మద్దు సత్యనారాయణ, సంకురాత్రి సతీష్,సొలస పుష్కర కుమార్, కు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి,యుఎస్ ప్రకాశ్ రావు,కాసాని చంద్ర మోహన్,సంక ప్రసాద్,డా భూక్యా ప్రసాద్, సత్యవరపు సంపూర్ణ,జజ్జూరపు శ్రీరామ్ మూర్తి ,గూడవర్తి వెంకటేశ్వరరావు,సున్నం సత్యనారాయణ,తదితరులు ఉన్నారు.

మనం



# భద్రాచలం



# ఆశీల పాటదారుడు పై ఎందుకంత వాత్సల్యం

**ఆశీల పాటదారుడు గిరిజనుడా.....**
**వార్డు సభ్యుడా...... అధికారా....?**
**ఆశీల పాటా..... ఇనిస్ట్రాల్మెంట్ స్కీమా**
**90% జమ చేయకుండానే ఆశీలు వసూళ్లు**




**భద్రాచలం, మే 31 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో మార్చి 18వ తేదీన భద్రాచలం గ్రామపంచాయతీ నిర్వహించిన వాహనాల పార్కింగ్ ఫీజు వసూళ్లకు ఆశీల పాట జరిగింది. మొదట రోజు నిర్వహించిన పాటలు అందరూ కలిసి రింగ్ అవటం వలన, ఆశీల పాట తక్కువగా రావడంతో గ్రామపంచాయతీ అధికారులు వాయిదా వేసి మరల మార్చి 18వ తేదీ నిర్వహించారు. ఆ పాట ను సోడే రామారావు అనే వ్యక్తి కోటి పదిహేను లక్షలకు దక్కించుకున్నాడు. ఇతను సామాన్య గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి,సోడే రామారావు ముందు పెట్టి గిరిజనేతరులు ఆశీల పాట దక్కించుకున్నారు అని ఆరోపణలు పట్టణంలో వినిపించాయి. అయితే ఇక్కడ చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే,ఆశీల పాట పాడిన వ్యక్తి 48 గంటల్లో 90 శాతం డబ్బులు కట్టాసి ఉంటుంది. మిగతా డబ్బులకు అధికారులు కొంత సమయం ఇస్తారు. 90% డబ్బులు కట్టాలేకపోతే,పాటను రద్దుచేసి మరల ఆశీలు పాట నిర్వహించాలని నిబంధనలు ఉన్నాయి.ఆశీలు పాట పాడిన సోడే రామారావు 2నెలల 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు 90% డబ్బులు కట్టలేదు. ప్రతిరోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి మాత్రమే వచ్చే భక్తుల వాహనాలకు మాత్రమే ఆశీలు వసూలు చేస్తున్నారు. 48 గంటల్లో కట్టాల్సిన 90 శాతం డబ్బులు కట్టకండే వసూలు చేయటం వెనక ఏమిటి రహస్యం అన్నది అంతుపట్టని ప్రశ్న...



**ఆశీల పాటదారుడు గిరిజనుడా...వార్డు సభ్యుడా...అధికారా....?**

భద్రాచలం గ్రామపంచాయతీ వాహనాల పార్కింగ్ ఫీజుతో ఏర్పాటు చేసిన ఆశీలు పాట నిర్వహణ మొదట్నుంచి వివాదాస్పదంగానే ఉంది.సోడే రామారావు 2నెలల 15 రోజుల వేయకు కాంట్రాక్టర్ చెల్లించిన పైకము వివరములు తేదీ02.04.2026 = =ం.5,00,000/- డిడి,.తేదీ02.04.2026 = =ం.6,00,000/- ,తేదీ2.04.20268,00,000/,తేదీ04.04.2 026 = =ం.10,00,000/-,తేదీ06.04.20 8,00,000/-,తేదీ.07.04.2026 = =ం.7,00,000/- ,తేదీ 11.04.2026 = =ం.10,00,000/- తేదీ.16.04.2026 = =ం.9,00,000/- తేదీ.17.04.2026 = 7,00,000/- వరకు 70 లక్షలు మాత్రమే గ్రామ పంచాయతీకి జమ చేశారు. ఆశీలు పాట నిర్వహించి 2నెలలు 15 రోజులు అవుతున్న 7వాయిదాలు ఇవ్వటం వెనుక ఎవరి హస్తం ఉంది.. బయట చర్చ సోడే రామారావు,భద్రాచలం పట్టణంలోని వార్డు సభ్యుడు కి బినామీ అనే చర్చ జరుగుతుంది...!అయితే వార్డు సభ్యుడు ఐతే ఇన్ని వాయిదాలు ఇస్తారా...!లేకపోతే ఈ ఇద్దరిని ముందు పెట్టి అధికారులు కథ నడిపిస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఎవరికి ఇవ్వని అవకాశాలు ఈ సంవత్సరం సోడే రామారావు కి ఇవ్వటం వలన పలు అనుమానాలు సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. గ్రామపంచాయతీ అధికారులు ప్రకటించిన ప్రకటనలో భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఆశీలు పాట నిర్వహణకు ప్రకటన ఇచ్చారు.తర్వాత శ్రీ సీతారామ చిన్నస్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తుల వాహనాలకు మాత్రమే ఆశీల్ వసూళ్లు చేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం 50 రూపాయలు ధరపెంచి 100 రూలు చేశారు. ఇక్కడే అధికారులు తెలివి ఉపయోగించారు.గుడికి ఎక్కువగా భక్తులు కారు,టాటా మ్యాజిక్లు, బస్సులలో వస్తారు.ఎక్కువగా కార్లు,టాటా మ్యాజిక్ వాహనాల్లోనే ఎక్కువగా వస్తారు. బస్సులల్లో భక్తులు రావడం అతి తక్కువ. అందుకనే కార్లు, టాటా మ్యాజికులకు గతంలో 50 రూపాయలు ఉండేది. ఇప్పుడు వంద రూపాయలు చేయటం వల్ల ఎక్కువ లాభం వస్తుంది.



## ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త నక్కా ప్రసాద్

**భద్రాచలం ,మే 31 (మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని భద్రాచలం ప్రముఖ వ్యాపారవేత్త నక్కా ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ప్రసాదాలు, చిత్రపటాన్ని పవన్ కళ్యాణ్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో నూతనంగా భద్రాచలం ప్రధాన అర్చకులుగా బాధ్యతలు స్వీకరించిన కోటి రామ స్వరూప్, శ్రవణ్, రఘు పుంగవ పాల్గొని పవన్ కళ్యాణ్ కు వేద ఆశీర్వచనం అందజేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి భద్రాద్రి క్షేత్రం తరపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయ వైభవం, నిత్య నిర్వహణలు, శ్రీరామనవమి కల్యాణ మహోత్సవాలకు దేశవ్యాప్తంగా తరలివచ్చే భక్తుల గురించి పవన్ కళ్యాణ్ తో చర్చించారు. భద్రాద్రి క్షేత్రానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను అర్చకులు వివరించారు. భద్రాచలం ఆలయంపై తనకు ప్రత్యేకమైన భక్తి, అనుబంధం ఉన్నాయని పేర్కొన్న పవన్ కళ్యాణ్, త్వరలో భద్రాచలం వచ్చి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుంటానని తెలిపారు. భద్రాద్రి శ్రీరాముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.అనంతరం నక్కా ప్రసాద్, అర్చక బృందంతో పవన్ కళ్యాణ్ ఆత్మీయంగా ముచ్చటించారు. భద్రాచలం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి క్షేత్రం తరపున పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీ ఆధ్యాత్మిక వాతావరణంలో సాదరంగా, ఆత్మీయంగా కొనసాగింది.

## ప్రెస్ ముసుగులో బలవంతపు వసూళ్లు
### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**భద్రాచలం క్రైమ్, మే 31 (మనం న్యూస్):** ప్రెస్ ముసుగులో బలవంతపు వసూళ్లకు పాల్పడిన ఇరువురు వ్యక్తులపై శనివారం భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.రోడ్డుపై వెళ్తున్న ట్రాలీ వాహనాలను వెంబడించి ఆపి మీడియా ప్రతినిధులు అని చెప్పుకుంటూ ఇరువురు వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నారని, వారికి భయపడి గతంలో కొంత లావాదేవీలు చేశామని, వ్యవసాయ నిమిత్తం ఎద్దులను తరలించిన కూడా ఆపి వీడియోలు తీస్తూ, మీడియాకు ఎక్కిస్తామంటూ చెప్పి తీవ్ర భయంభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇదేవిధంగా బుధవారం సాయంత్రం కూడా వెంబడించి ఆపి భయభ్రాంతులకు గురి చేశారంటూ కోదాడకు చెందిన రవికుమార్ అనే వ్యక్తి భద్రాచలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఇరువురిపై బలవంతపు వసూళ్ల సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సతీష్ తెలిపారు.

## పొగాకు వల్ల కలిగి నష్టాలపై యువతకు అవగాహన



**దుమ్ముగూడెం మే 31( మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి ఎల్ ఎస్ ఏ , గౌరవ సెక్రటరీ ఆదేశాల మేరకు, దుమ్ముగూడెం మండలశీ గుర్రాల బైలు గ్రామంలో లీగల్ సర్వీస్ అథారిటీ వాలంటీర్ పిలక వెంకట్ రమణ రెడ్డి పొగాకు వల్ల కలిగిన నష్టాలు గురించి యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వాడకం వలన నోటి క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్, దంతాలు, నోరు చిగురు వ్యాధి, పళ్ళు పసుపు రంగు, దుర్వాసన రుచి తెలియకపోవడం వంటి ప్రమాదకర వ్యాధులు సోకుతాయని వివరించారు. పొగ తాగడం వల్ల,ఆయాసము, పక్షవాతము పొగాకు వల్ల రక్తనాళాలను పాడు చేస్తుందని, ఊపిరి దెబ్బతింటాయని, వాటి వల్ల జరిగిన నష్టాలు గురించి యువతకు తెలిపారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి :సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం ,మే 31 (మనం న్యూస్):** నేడు డివిజన్ ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూ సమస్యల పరిష్కారం మరియు వ్యక్తిగత సమస్యలతోపాటు డివిజన్లోని వివిధ రకాల సమస్యల గురించి ప్రజలు లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ, సంబంధిత డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులు ఉదయం 10:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయం నకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.



## భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుంటా శ్రీనివాస్కి ఆత్మీయ వీడ్కోలు

**భద్రాచలం, మే 31 (మనం న్యూస్):**భద్రాచలం కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా గత రెండు సంవత్సరాలకు పైగా ఎంతో సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలందించిన కుంటా శ్రీనివాస్ సాధారణ బదిలీలో భాగంగా జగిత్యాల కోర్టుకు వెళ్తున్న సందర్భంగా, భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.?ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ శ్రీనివాస్ భద్రాచలంలో తన బాధ్యత కాలంలో అసాధారణమైన పనితీరును ప్రదర్శించారని, క్లిష్టమైన కేసుల్లో కూడా ఎంతో పారదర్శకతతో వ్యవహరించి,న్యాయ వ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. ఆయన వృత్తిపరమైన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి, అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.అనంతరం ఇతర సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు శ్రీనివాస్ కి ఎల్లప్పుడూ ఉండాలని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి ప్రజలకు, న్యాయ వ్యవస్థకు మరింత విశిష్టమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను శాలువా,పూలమాలలతో న్యాయవాదులందరూ కలిసి ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాతా లలిత, లేడీ రిప్రెసెంటేటివ్ ఎం. తరుణి, సీనియర్ న్యాయవాదులు కే. శ్రీమన్నారాయణ, గొడపర్తి నాగరాజు, సి. హెచ్.ఎన్. అంబేద్కర్, పామరాజు తిరుమలరావు, దాట్ల సంధ్య, సౌజన్య తదితర న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# కర్రెగుట్టల్లో "మనం"..

- అభివృద్ధి దిశగా బ్లాక్ హిల్స్
- జోరుగా సాగుతున్న రహదారి నిర్మాణం
- మురుమూరు నుండి తడపల వరకు పూర్తి
- పూజారి కాంకేర్ నుండి రోడ్ వేస్తున్న సిజి ప్రభుత్వం
- మరో **800** మీటర్ల రోడ్డు వేస్తే **45** కిలోమీటర్ల రోడ్ పూర్తి
- అడవులలో అడుగడుగునా పహారాకాస్తున్న పోలీసులు
- కర్రెగుట్టలపైకి మొట్టమొదటి సారిగా చేరుకున్న మీడియా







**చర్ల, మే 31 (మనం న్యూస్) :** ఏడాది క్రితం వరకు తుపాకీ మోతలు, బాంబు పేలుల్లతో దద్దరిల్లిన కర్రెగుట్టలపై నేడు ప్రశాంత వాతావరణం నెలకొంది. గత ఏడాది ఇదే సమయంలో భద్రతా బలగాలు మావోయిస్టుల నడుమ ఇక్కడ భీకర పోరు సాగింది. భద్రతా బలగాలు 21 రోజుల పాటు బాంబుల వర్షం కురిపించి కర్రెగుట్టలను మావోయిస్టుల నుండి విముక్తి కలిగించి తమ అధీనంలోకి తీసుకుంది. ఈ ఏడాది జనవరిలో కర్రెగుట్టలలో బాగమైన పాముసూరు, తడపల లలో సిఆర్పిఎఫ్ బేస్ క్యాంప్ లను ఏర్పాటు చేసి బ్లాక్ హిల్స్ పై అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ. 40 కోట్ల వ్యయంతో కర్రెగుట్టలను రెండుగా చీల్చుతూ చేపట్టిన రహదారి నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మొట్టమొదటి సారిగా "మనం" కర్రెగుట్టలపైకి చేరుకొని అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అందిస్తున్న ప్రత్యేక కథనం.

తెలంగాణ – ఛత్తీస్ఘడ్ సరిహద్దులో సుమారు 50 కిలోమీటర్ల పొడవు, 37 కిలోమీటర్ల వెడల్పుతో సహజ సిద్దంగా ఈ గుట్టలు ఏర్పడ్డాయి. మావోయిస్టులు ఈ గుట్టలను అడ్డాగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగించారు. తెలంగాణ, ఛత్తీస్ఘడ్ లతో పాటు మహారాష్ట్రకు సులువుగా చేరుకునేందుకు కర్రెగుట్టలను వారు కారిడార్ గా మార్చారు. ఆ పార్టీకి చెందిన పొలిట్ బ్యూరో, కేంద్ర, రాష్ట్ర కమిటీలకు చెందిన వారు ఈ గుట్టలను అడ్డాగా చేసుకొని తమ కార్యకలాపాలను విస్తరింపచేసారు. శత్రు దురద్భేద్యంగా ఉండటంతో వారు దీనిని రక్షణ కవచంగా మార్చుకున్నారు. మావోయిస్టులు చేసిన ఒక్క తప్పుకు భారీ మూల్యం చెల్లించుకున్నారనే చెప్పాలి. 2025 లో వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన పలువురు గిరిజనులు కర్రెగుట్టలపైకి వెల్లి వంట చెరుకు తెచ్చుకునే యత్నంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలు పేలి అనేక మంది మృతిచెందడం, గాయపడటం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. దీంతో అప్పటి వెంకటాపురం – వాజేడు మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి శాంత ఒక ప్రకటన విడుదల చేసారు. తమ రక్షనార్ధం కర్రెగుట్టల చుట్టూ భారీ మొత్తంలో ఐఈడిలను అమర్చామని, గ్రామస్తులు ఇటువైపు రావద్దంటూ లేఖలో హెచ్చరించారు. ప్రకటన విడుదలయ్యే సమయానికి ఆపరేషన్ కగార్ ముమ్మరంగా సాగుతోంది. మావోయిస్టుల లేఖతో కేంద్ర ఇంటిలిజెన్స్ వర్గాల దృష్టి కర్రెగుట్టలపై మరలింది. మావోయిస్టు అగ్రనేలంతా కర్రెగుట్టలపైకి చేరుకున్నారని నిర్ధారించుకొని కేంద్రప్రభుత్వానికి ఉప్పందించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి కర్రెగుట్టలపై ఉన్న మావోయిస్టుల ఏరివేతకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2025 ఏప్రెల్ 21వ తేదీన ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పేరిట వేలాదిమంది భద్రతా బలగాలు కర్రెగుట్టలను చుట్టు ముట్టాయి. ఈ అపరేషన్ మే 11 వరకు సాగింది. ఒకపక్క మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను వెలికి తీసుకుంటూ ఒకొక్క అడుగు కర్రెగుట్టలపైకి వేసారు. ఈ క్రమంలో ఐఈడిలు పేలడంతో అనేకమంది గ్రేహౌండ్స్, సిఆర్పిఎఫ్, డిఆర్జి బలగాలు మృతి చెందారు, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో కర్రెగుట్టలపై బాంబుల వర్షం కురిపించారు. ఈ దాటికి మావోయిస్టు అగ్రనేతలు తప్పించుకోగా 28 మంది మావోయిస్టులు మృతిచెందారు. 21 రోజుల పోరాటం అనంతరం కర్రెగుట్టలను భద్రతా బలగాలు తమ అధీనంలోకి తీసుకున్నాయి. ఈ లోగా వర్షాలు ఆరంభం కావడంతో కొంత విరామం తర్వాత కర్రెగుట్టలపై మావోయిస్టులు అమర్చిన వందలాది ఐఈడిలను గుర్తించి నిర్వీర్యం చేసారు.



కర్రెగుట్టలను స్వాదీనం చేసుకున్న అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధికి శ్రీకారం చుట్టాయి. సుమారు 40 కోట్ల వ్యయంతో వాజేడు మండలం మురుమూరు గ్రామం నుండి తెలంగాణ సరిహద్దు తడపల వరకు కర్రెగుట్టలపై 30 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం పూర్తి చేసారు. పలు చోట్ల భారీ గుట్టలను బాంబులతో పేల్చివేసి రెండు గుట్టల నడుమ రహదారిని నిర్మించారు. మరోవైపు ఛత్తీస్ రాష్ట్రం భీజపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పూజారికాంకేర్ గ్రామం నుండి తెలంగాణా సరిహద్దు గ్రామమైన తడపల వరకు గల సుమారు 15 కిలోమీటర్ల రహదారి పనులు అక్కడి ప్రభుత్వం చేపట్టింది. రెండు రాష్ట్రాల సరిహద్దులో సుమారు 500 మీటర్ల రహదారి నిర్మాణ పనులు అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో నిలిచిపోయింది. ఈ కొద్ది దూరం కూడా పూర్తయితే పూజారి కాంకేర్ నుండి మురుమూరు వరకు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రయాణించ వచ్చు. ఇదే జరిగితే వెంకటాపురం, వాజేడు మండలాల వాసులకు ఛత్తీస్ఘడ్ ప్రయాణం తెలికవుతుంది. పామునూరు, తడపల హిల్స్, తడపల వద్ద పోలీస్ బేస్ క్యాంప్ లను ఏర్పాటు చేసారు. భద్రతా బలగాల తుపాకీ నీడన జోరుగా నిర్మాణ పనులు సాగుతున్నాయి. పనులు సాగుతున్న 30 కిలో మీటర్ల మేర అడుగడుగునా భద్రతా బలగాలు మొహరించారు. అడవిలో ఎక్కడ చూసినా ఖాకీలే కనిపించారు. ఇదిలా ఉండగా కేంద్ర అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో ప్రస్తుతం మట్టి రోడ్డు నిర్మించారు. అనుమతులు వచ్చిన తరువాత వాగులు, వంకలపై వంతెనల నిర్మాణం, బిటి రహదారి పనులను చేపట్టనున్నారు. మరి కొద్దిరోజులలో వర్షాలు ఆరంభమయ్యే అవకాశం ఉండటంతో వంతెనలు, బిటి నిర్మాణ పనులు అక్టోబర్, నవంబర్ నుండి కొనసాగుతాయని భావిస్తున్నారు...

(మిగతా రేపటి సంచికలో)

---

# మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## మండలానికి రెండు ప్రీ ప్రైమరీ స్కూల్స్ మంజూరు



**చర్ల, మే 31 (మనం న్యూస్) :** చర్ల మండలానికి మరో రెండు ప్రీ ప్రైమరీ స్కూల్స్ మంజూరయ్యాయి. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నతాదికారుల ఉత్తర్వులు జారీ చేసారు. రైస్ పేట కాలని, కొత్తపల్లి మండల పరిషత్ ప్రాదమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఎల్ కే జి, యూ కే జీ తరగతులు ప్రారంభమవనున్నాయి. వీరికి బోదించేందుకు గాను ఒక ఉపాద్యాయురాలు, సహాయకురాలిని కాంట్రాక్ట్ పద్దతిలో తీసుకోనున్నారు. ఇప్పటికే చర్ల మండలంలోని కుదునూరు, పూసుగుప్ప ప్రభుత్వం పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ నడుస్తున్నాయి. తాజాగా మంజూరయిన వాటితో కలిపి మొత్తం మండలంలో నాలుగు ప్రీప్రైమరీ పాఠశాలలు ఉన్నాయి. రెండు పాఠశాలలో చిన్నారుల సౌకర్యార్ధం స్కూల్స్ ప్రారంభం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇరప వంశ మహా జాతరకు సర్వం సిద్ధం

**– నేటి నుండి శిర్రాజు బాలరాజుల జాతర మహోత్సవం**

**– భారీగా హాజరుకానున్న ఇర్ప వంశీయులు**

**చర్ల, మే 31: (మనం న్యూస్) :** ఆదివాసి కోయ సమాజానికి చెందిన ఇర్ప వంశస్థుల ఆరాధ్య దైవాలైన శిర్రాజు--బాలరాజుల మహా జాతర నేటి నుండి జూన్ 3 వ తేదీ వరకు మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఘణంగా జరగనుంది. ఈ మేరకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. తెలంగాణ, ఆంద్రప్రదేశ్, ఛత్తీస్ఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో నివసిస్తున్న ఇర్ప వంశస్థులు కుటుంబ సమేతంగా జాతరకు హాజరుకానున్నారు.
ఇరర్ప వంశీయుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, గొట్టు-- గోత్రాలు, వావి వరసలను యువతకు పరిచయం చేయడమే జాతర ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. జూన్ 2న కోయ సమాజ మూలాలు, ఇర్ప వంశ పూర్వచరిత్ర, వివిధ ఇంటిపేర్ల ఆవిర్భావంపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.జాతరలో భాగంగా ప్రత్యేక పూజలు, ఇలవేల్పు శక్తుల ఆహ్వానం, మొక్కుబడుల చెల్లింపు, శుంకులు పోయడం, గంగాస్నానం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. మే 31న ఆనతి పూజ, జూన్ 1న గుడి అలంకరణ, ఇలవేల్పు శక్తుల ఆహ్వానం, జూన్ 2న పూర్వచరిత్ర సమావేశం, పెద్దపండుగ, జూన్ 3న మొక్కుబడులు, గంగాస్నానం, వనప్రవేశ కార్యక్రమాలతో జాతర ముగియనుంది అని నిర్వాహకులు తెలియచేసారు.






# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిల్ పంపిణీ

### – ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరు



**టేకులపల్లి, మే 31 (మనం న్యూస్ )** : లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి సౌజన్యంతో విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం.ముఖ్య అతిథులుగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరైనారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆర్థిక సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి మరియు బాలికల ప్రోత్సాహం లక్ష్యంగా పలు పాఠశాలల విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయ ఎమ్మెల్యే కోరం కనకయ్య విద్యార్థినులకు సైకిళ్లను అందజేసి, వారి విద్యాభ్యాసంలో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు పాఠశాలకు సులభంగా చేరుకోవడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగిలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్, ఇస్లావత్ రెడ్డి నాయక్, సంజయ్, నర్సింగ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి అధ్యక్షులు కేశ.వేణుగోపాలరావు మాట్లాడుతూ, సమాజ సేవే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సంక్షేమ రంగాల్లో క్లబ్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. క్లబ్ కార్యదర్శి తోటకూర సందీప్ కుమార్ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించి, లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ట్రెజరర్ శ్రీ దుర్గారావు, వీరభద్రం మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బొడ్డుపల్లి బ్రహ్మచారి కార్యక్రమం విజయవంతానికి విశేషంగా కృషి చేశారు. క్లబ్ సభ్యులు బండ్ల శ్రీనివాస్, బండ్ల రజిని, అంబాల బాలయ్య, అంబాల మయూరి, ఆర్ ఎం. నరసింహారావు, ఉపేందర్ రావు తదితరులు సేవాభావంతో కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని అందించారు.విద్యార్థినుల విద్యాభివృద్ధికి, వారి భవిష్యత్ ఉన్నతికి తోడ్పడే ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.సేవే మా ధ్యేయం విద్యార్థుల అభివృద్ధియే మా లక్ష్యం” అనే నినాదంతో లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి సమాజ సేవలో ముందంజలో నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని సంకల్పించింది.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

### – పి వై ఎల్,రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల బానుచందర్



**టేకులపల్లి మే 31 (మనం న్యూస్ )** : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను జూన్ 2 నుండి అమలుచేయాలి.నోముల భానుచందర్ ప్రగతిశీల యువజన సంఘం్రూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులు హైకోర్టులో ప్రభుత్వం పై కేసు వేసిన సందర్భంగా తక్షణమే ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని హైకోర్టు తీర్పునివ్వడం జరిగింది. దీనికి సంబంధించి 8(ఎనిమిది) వారాల గడువు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఇవ్వడం జరిగింది. హైకోర్టు తీర్పులో ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు(ప్లాట్ ), పెన్షన్ తదితర ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆదేశించడం జరిగింది. కావునా హైకోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజమైన ఉద్యమ కారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

## హెల్త్ కార్డుల కోసం జీతంలో కోత విధించడం సరికాదు

### ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలి.లేనిచో ఉద్యమం తప్పదు

### టిపిటిఎఫ్ ఇల్లందు మండల అధ్యక్షులు భూక్య వెంకట్రాం

**ఇల్లందు, మే 31 (మనం న్యూస్)** : ఇల్లందు టిపిటిఎఫ్, మండల అధ్యక్షులు భూక్య వెంకట్రామ్, ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆరోగ్య పథకానికి సంబంధించి అధికారికంగా హెల్త్ కార్డులు జారీ చేయకుండానే ముందస్తుగా ఆర్థికశాఖ మే నెల జీతంలో కోతలు విధించడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నట్టు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఇల్లందు మండల అధ్యక్షులు భూక్య వెంకట్ రామ్ తెలిపారు. ఇంతవరకు ఆర్థిక శాఖ విధివిధానా లనుప్రకటించకుండానే,ఏ హాస్పిటల్స్ ఈ స్కీం కింద వర్తిస్తాయో తెలపకుండానే,ఎలాంటి వ్యాధులకు సంబంధించి చికిత్సలుచేస్తారోతెల పకుండానే,ముందస్తుగా ఉద్యోగుల నుంచి ఎలాంటి అనుమతులులేకుండానే కోతలు విధించారు.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.ఆరోగ్యశాఖకు సంబంధించిన వెబ్సైట్లో ఉద్యోగుల వివరాలు కూడా పూర్తిగా నమోదు కాలేదని, మే 31 వరకు నమోదు చేయడానికి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని,ఇంతవరకు పూర్తిగా నమోదు కాకుండానే ఏ విధంగా కోత విధిస్తారని వారు ప్రశ్నించారు.భార్యాభర్తలు ఉద్యోగులైన పక్షంలో ఏ విధంగా నమోదు చేసుకోవాలో ఇంతవరకు ఎలాంటి పూర్తిస్థాయి వివరణ అందుబాటులో ఉంచలేదని,అదేవిధంగా మే 30 వరకు కూడా వెబ్సైట్లో చాలా మార్పులు చేశారని,ఇంకా పూర్తిస్థాయి మార్పులు కూడా చేయాల్సిన అవసరం ఉందని అధికారులు తెలియజేస్తున్న తరుణంలో,చడి చప్పుడు లేకుండా జీతంలో కోత విధించడం అన్యాయమని వారు చెప్పారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ద్వారా అభిప్రాయాలను సేకరించి,ఆరోగ్య కార్డుల జారీలో మార్గదర్శకాలు తయారు చేసి,విడుదల చేయాలని,ప్రత్యేకంగా ఎవరైతే ఈ పథకంలో చేరడానికి ఆసక్తి చూపుతారో వారికే కోత విధించాలని,ఇష్టం లేని వారికి కోత విధించకుండా నిబంధనలు తయారు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తనకు తానుగా ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించి రక్షణ తీసుకోవాల్సిన బాధ్యత నుంచి తప్పించుకునే క్రమంలో ఒక కొత్త విధానానికిశ్రీకారంచుడుతూ,ఉద్యోగుల నుంచి ప్రీమియం చెల్లింపును కోరింది.దీనిని కొన్ని సంఘాలువ్యతిరేకిం చాయి.అయినా ప్రభుత్వం ఆరోగ్య కార్డులు జారీకి సిద్ధమైంది.కానీ అందరూ ఉద్యోగులకు ఆరోగ్య కార్డుల కొరకు కోత విధించడం అన్యాయమని,ఉద్యోగుల దగ్గర ఆప్షన్ తీసుకొని మాత్రమే కోతలు విధించాలనిడిమాండ్,చేశారు.అంతేకాకుం డా ఇప్పుడునెల జీతంలో ముందస్తుగానేకోతవిధించారనీ,ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విధించిన కోతను మళ్ళీ మే నెల జీతంలో కలిపి చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్ధమవుతున్నామని వారు తెలిపారు.

## పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

### – మాణిక్యారాశీలో ఘనంగా అఖిల భారత రైతుకులి సంఘం (ఏఐకేఎంఎస్) ఇల్లందు మండల మహాసభ



**ఇల్లందు, మే 31 (మనం న్యూస్)** : ఇల్లందు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్ ) మండల మహాసభ ఆదివారం మాణిక్యారం లో 100 మంది ప్రతినిధులతో నిర్వహించారు. మహాసభకు ముందు పోచారం మాజీ సర్పంచ్ వాంకుడుతు శ్రీను, జెండాను ఆవిష్కరించారు. అధ్యక్ష వర్గంగా మూడు మాలు, మోకాళ్ళ కృష్ణ, చిన్నస్వామి వ్యవహరించారు. ఈ సభను జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, (సాగర్ ) ప్రసంగించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టబడుతుంది. అమెరికాతో భారత ప్రభుత్వం అసమాన వాణిజ్య ఒప్పందం చేసుకుంది. దీనివలన వ్యవసాయ మార్కెట్ మొత్తంగా అమెరికా చేతిలోకి వెళ్లనున్నది.ముఖ్యంగా కార్పొరేట్ కంపెనీల దోపిడీకి గురికానున్నది. ఈ ప్రమాదకర పరిస్థితి నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని ... రైతులను రక్షించుకోవాలని ఏఐకేఎంఎస్ కేంద్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. వ్యవసాయ మార్కెట్లోకి దళారీలు ప్రవేశించి క్వింటాలుకు? 500 నుండి ?800 వరకు రైతులను దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఏ పంటకు కూడా లభించటం లేదు. పంటలను కొంటామని ప్రభుత్వ విచ్చిన హామీలు 50% కూడా అమలు కావటం లేదు.. సకాలంలో ధాన్యం, మక్కలు కొనుగోలు చేయకపోవటం వలన ఇల్లందు మండల రైతులు కోట్లలో నష్టపోయారు.. ఈ నష్టానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నది. ఇప్పటికే ఎరువుల ధరను 30% కు పైగా పెంచారు.కొరతనుసృష్టిస్తున్నారు. బ్లాక్ మార్కెట్ రాజ్యమేలనున్నది. డీజిల్ రేటు పెరగటం వలన సాగు ఖర్చులు పెరగనున్నాయి.. గత సంవత్సరముతో పోల్చుకుంటే ఉత్పత్తి ఖర్చు 30% పైగా పెరగనున్నది.. ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. అనంతరం ఇల్లెందు మండల ఏఐకేఎంఎస్, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు... మండల అధ్యక్షుడిగా పూనెం కోటయ్య, ప్రధాన కార్యదర్శిగా మూడు మాలు. ఉపాధ్యక్షుడిగా నునావత్ తులిసియా, వేంపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి గుల్ల సదయ్య తో పాటు మరో 12 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సభలో అమరవీరులకు సంతాపాన్ని తెలియజేశారు.. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సారంగపాణి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు సరోజ లు సందేశాన్ని ఇచ్చారు.

## ఇల్లందులో టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**ఇల్లందు, మే 31 (మనం న్యూస్)** : ఇల్లందు జగదాంబ సెంటర్ తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగాలనుస్మరిస్తూ ,టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)జర్నలిస్టులుకొవ్వొత్తులతోనివాళు లర్పించారు.ఈసందర్భంగా ,టియుడబ్ల్యూజె, (టిజెఎఫ్) డివిజన్ అధ్యక్షుడు గుర్రం రాజేష్, మాట్లాడుతూతెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ముందుకు సాగుతున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అ యూనియన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాదిమంది అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో 2001 మే 31న తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టిజెఎఫ్) ఆవిర్భవించిద్దని తెలిపారు. ఆంధ్ర పెత్తందారులు తెలంగాణ సంపదను తరలించుకు పోయేందుకు కుట్రలు జరుగుతున్నాయని, నీళు ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రాంత ప్రజలకు అందే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ల పాత్ర ఎంతో ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటూ పోరాటాలు చేస్తేనే హక్కులు సాధించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) సభ్యులు చాగర్ల సంతోష్, బత్తుల రాధాకృష్ణ, ఇల్లందుల నాగేశ్వరరావు, అబ్బురి డానియల్, మాటేటి మధు బాబు, తాడూరి శేఖర్, వి రాజు, సాధనపల్లి నందు, ఏ ఎస్ రావు, రఫీ, కల్లేపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## విద్యారంగంలో దొడ్డి భద్రయ్య సేవలు ఆదర్శప్రాయం

### పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, మే 31(మనం న్యూస్):** విద్యా సేవలో అంకితభావం, క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి విద్యారంగంలో 37 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ దొడ్డి భద్రయ్య పదవీ విరమణ కార్యక్రమం మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి భద్రయ్యని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్‌గా, పరిపాలన దక్షకుడిగా దొడ్డి భద్రయ్య చేసిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. వేలాది మంది విద్యార్థులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి మార్గదర్శకుడిగా నిలిచి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, విద్యార్థులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

### మోదీ ప్రభుత్వ రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా

## నేటి నుండి 6 వరకు నిరసన కార్యక్రమాలు

### – పెరిగిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించండి
### – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏఐకెఎస్ డివిజన్ నాయకులు శంకరన్న, మాచర్ల సత్యం




**గుండాల మే 31(మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో విలేకర్ల సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు మాచర్ల సత్యం ఈసం శంకరన్నలు మాట్లాడుతూ పశ్చిమాసియా సంక్షోభాన్ని సాకుగా చూపుతూ మోడీ ప్రభుత్వం జాతీయ రైతాంగానికి ప్రజలకు తక్కువ ఎరువులు వంటల్లో తక్కువ నూనె వాడాలని వర్క్ ఫ్రెమ్ హోమ్ చేయాలని అనేక ఇతర సలహాలను ఇచ్చింది మోదీ ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల ధరలను కేవలం 11 రోజుల్లో లీటరుకు 8 రూపాయలు పెంచింది అన్నదాతలైన రైతాంగంతో సహా శ్రమజీవులైన ప్రతి విభాగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడు. ప్రజల. ముఖంగా రైతాంగం భుజాలపై ఉన్న భారాన్ని తగ్గించాల్సింది పోయి మోదీ ప్రభుత్వం మరిన్ని భారాలను మోపుతోంది. స్వామినాథ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతాంగానికి తమ పంటలపై కనీస మద్దతు ధర ఎం ఎస్ పి లభించడం లేదు వ్యవసాయ ఉత్పాదకాల (ఇన్ పుట్స్) ధరలు నిరంతరం పెరుగుతున్నాయి పెద్ద సంఖ్యలో రైతాంగం సంవత్సరానికి 200 రోజుల పని. రోజుకు 700 రూపాయల కూలి డిమాండ్ చేస్తుంటే మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు శ్రామిక ప్రజల అంచనకు అవసరాలకు విరుద్ధంగా ఉంటున్నాయి మోదీ ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ (ఉపాధి హామీ చట్టం)ని పూర్తిగా రద్దుచేసి దాని కేవలం కేంద్ర పర్యవేక్షణలోని ఒక పథకంగా మార్చేసింది గ్రామీణ ప్రజలు భూమిలేని వారికి భూమి. ఇల్లు లేని వారికి ఇల్లు ఉద్యోగం లేని వారికి ఉద్యోగం వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరాలు చిన్న సన్న కారు మధ్యతరగతి రైతులందరికీ పూర్తి రుణమాఫీని డిమాండు చేస్తున్నారు అయితే. రైతు ప్రజల న్యాయమైన చట్టబద్ధమైన డిమాండ్లను నెరవేర్చడానికి బదులుగా మోదీ పాలన ఇదో అమెరికన్ వాణిజ్య ఒప్పందం ద్వారా మన వ్యవసాయాన్ని విదేశీ స్వదేశీ కార్పొరేట్లకు తెరవడం ద్వారా దేశ ప్రయోజనాలను రైతు ప్రయోజనాలను తాకట్టు పెడుతోంది భారత ఆర్థిక వ్యవస్థ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని మోదీ పాలన గొప్పలు చెప్పుకుంటుంది అలాంటప్పుడు పెట్రోల్. డీజిల్.(సీఎన్ జీ) ధరలను దాదాపు ప్రతిరోజు ఎందుకు పెంచుతున్నారని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ గుండాల మండల అధ్యక్షు కార్యదర్శి పూనెం లక్ష్మన్న,ఈసం సింగన్న మండల నాయకులు ఈసం చంద్రన్న,బానోతు వాగ్య తెల్లం రాజు,ఊకే బాబు, కోడూరు జగన్,సనప కిష్టన్న రావు,ఎట్టి రాంబాబు,కల్తి పాపన్న, మోకాల పోతన్న,కుంజ కృష్ణ, వాగబోయిన మోహన్ రావు,కల్తి రామన్న తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బకు యువ రైతు మృతి

### – ఈసం బిక్షం మరణం తీవ్ర విచారకరం
### – సర్పంచ్ భూక్యా మంగమ్మ, కాంగ్రెస్ నాయకులు భూక్యా శ్రీను



**గుండాల,మే31(మనంన్యూస్):** గుండాల మండల పరిధిలోని రోళ్లగడ్డ పంచాయతీ రోళ్లగడ్డ గ్రామానికి చెందిన ఈసం బిక్షం వడదెబ్బకు గురై మృతి చెందడం తీవ్ర విచారకరమని రోళ్లగడ్డ పంచాయతీ సర్పంచ్ భూక్యా మంగమ్మ,కాంగ్రెస్ మండల నాయకులు భూక్యా శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. వడదెబ్బ తగలడంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందడం బాధాకరమన్నారు గతంలోనే తండ్రి మరణించగా,ఆ కుటుంబానికి అన్నీ తనై అండగా ఉండి,కుటుంబాన్ని చూసుకునే బిక్షం మరణం ఆయన కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు ?ఈసం బిక్షం ఆకస్మిక మరణం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాముఅలాగే బిక్షం మృతదేహానికి పోస్టుమార్టం కోసం ఇల్లందు వెళ్లిన భుక్య శ్రీను,రోళ్లగడ్డ గ్రామంలో దహన కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు దగ్గర ఉండి తన సహాయ సహకారాలు అందించారు

## ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు



**అశ్వాపురం, మే 31 ( మనం న్యూస్ ):** మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకులు, సామాజిక కార్యకర్త అంగోత్ మంగీలాల్ కుమారుడు టాటా లాల్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం మధ్యాహ్నం మంచి కంటి నగర్ లోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా జ్ఞానజ్యోతిని వెలిగించి, ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ, పిల్లలకు చదువుతో పాటు తోటివారికి సాయపడే గుణం, వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు తోడుగా ఉండే సంస్కారం నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వేసవి సెలవుల్లో విద్యార్థులు వృద్ధాశ్రమాలను, గ్రామాలను సందర్శించడం వల్ల వృద్ధుల కష్టాలు, ప్రజా సమస్యలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాటా లాల్ తల్లి అనసూయ, నాయనమ్మ-తాతయ్య లక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలలో విశిష్ట అతిథిగా డాక్టర్ తోకల రమేష్




**అశ్వాపురం, మే 31( మనం న్యూస్ ):** ఖమ్మం కళా గుమ్మంగా ప్రసిద్ధి గాంచిన భక్తరామదాసు కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలలో మండలానికి చెందిన మల్లెల మడుగు నివాసి, సాంస్కృతిక పరిరక్షణ నిపుణుడు డాక్టర్ తోకల రమేష్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ సినీ ప్రస్థానం, ఆయన తెలుగు చిత్రసీమకు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తోకల రమేష్ మాట్లాడుతూ, సూపర్ స్టార్ కృష్ణ సినీరంగ ప్రయాణం, సినీ రంగంలో ఆయన సృష్టించిన నూతన ఒరవడులు తెలుగు సినిమాకు కొత్త సాంకేతికతను పరిచయం చేసిన మహానటుడని కొనియాడారు. యువత సూపర్ స్టార్ కృష్ణ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. డా.రమేష్ ప్రసంగం ఆద్యంతం కృష్ణ అభిమానులను ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమంలో సినీ అభిమానులు, ప్రముఖులు, వివిధ రంగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుక విజయవంతంగా జరగడం పట్ల నిర్వాహకులు డాక్టర్ తోకల రమేష్ అభినందించారు. మారుమూల గ్రామీణప్రాంతం నుండి ఇలాంటి కార్యక్రమానికి డాక్టర్ తోకల రమేష్ విశిష్ట అతిథిగా హాజరుకావడం చూస్తే ఆ కళామతల్లి, తన జానపద కళను కౌగిలించుకోవడానికి కళల గుమ్మం ఖమ్మంకు పిలిచినట్టుగా భావిస్తున్నట్లు తోటి కళాకారులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

మనం



# పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసిన కలవలనాగారం సర్పంచ్, గ్రామస్తులు..



**కరకగూడెం, మే 31(మనం న్యూస్):** కరకగూడెం మండలం కలవలనాగారం గ్రామానికి చెందిన సర్పంచ్ కల్తీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వివరించారు.గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న సుమారు 140 కుటుంబాలకు పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని, గతంలో కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన పోడు పట్టాల ప్రక్రియను పునఃప్రారంభించి అర్హులకు పట్టాలు అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు. గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంతర్గత రహదారుల అభివృద్ధి, పంచాయతీ పరిధిలోని అంగోరు గూడెం గ్రామానికి విద్యుత్ మరియు రహదారి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.గ్రామ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్తీ విజయ్ కుమార్, కలం సాంబమూర్తి, ఇర్ప బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, నర్సమ్మ, తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆటలు, పాటల పోటీలు

**ఇల్లందు, మే 31 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి జీఎం కార్యాలయంలో ఆదివారం 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఇల్లందు ఏరియాలో మహిళా ఉద్యోగులు, వైసీఓఏ క్లబ్ సభ్యులు, సేవా సమితి సభ్యులు ట్రైనర్ల కోసం వివిధ క్రీడా కార్యక్రమాలనునిర్వహించారు. .ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలో మహిళా ఉద్యోగులకు ఆటల-పోటీలను నిర్వహించగా, ఉత్సాహంగా పాల్గొన్న ఉద్యోగులు తమ ప్రతిభను ప్రదర్శించారు. అలాగే సీఆర్ క్లబ్‌లో సేవా సమితి సభ్యులు, ట్రైనర్ల కోసం ఆటల-పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు చాలా ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిబాను కనబరిచారు. అనతరం వైసీఓఏ క్లబ్ సభ్యులకు సేవ అధ్యక్షురాలు వి.రమ పాల్గొని ఈ ఆటల-పోటీలనుప్రారంబించారు. ఈసందర్భంగా సేవ అధ్యశురాలు వి.రమ మాట్లాడుతూ ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జూన్ 2న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపినారు..ఈ కార్యక్రమాలలో సీనియర్ పర్సనల్ అధికారి వరిపల్లి అజయ్, సేవా సమితి కో-ఆర్డినేటర్ బి.కోట సాంబయ్య, మహిళా ఉద్యోగులు, వైసీఓఏ క్లబ్ సభ్యులు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశ్నిస్తే కేసులు పెడతారా.?

– రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు సహజం

– భజన చేస్తే మీకు పదవులు వస్తాయేమో కానీ దానివల్ల ప్రజలకు ఒరిగేది ఏమిటి

– బిఆర్ఎస్, పార్టీ సీనియర్ నాయకులు యలమద్ది రవి...!!

**ఇల్లందు, మే 31 (మనం న్యూస్) :** ఇల్లందు టిఆర్ఎస్, పార్టీ సీనియర్ నాయకులు యలమద్ది రవి, ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు సోషల్ మీడియా నాయకుల పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ, క్రిమినల్, కేసులు నమోదు చేయాలంటూ చేసిన ఫిర్యాదు పై భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు యలమద్ది రవి, ఘాటుగా స్పందించారు.. ఈసందర్భంగా....ప్రజాస్వామ్యంలో రాజకీయాలు అన్నాక విమర్శ ప్రతి విమర్శ సహజం కానీ ఇందుకు విరుద్ధంగా ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు బనయించడమే కాకుండా, చట్టాన్ని చేతిలోకి తీసుకొని డైరెక్టుగా ఎక్కడ కూడా కుల ప్రస్తావన రాకపోయినా కూడా కులాల పేరుతో ప్రతిపక్ష పార్టీ బీసీ నాయకులను టార్గెట్ చేస్తూ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తూ వేధించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తే తమ ఉనికిని కోల్పోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ వారు తప్పుడుకేసులుబనాయిస్తున్నారని అన్నారు. అయినా మా సోషల్ మీడియా నాయకులు వాట్సాప్ గ్రూపులలో షేర్ చేసిన ప్రెస్ నోట్ లో ఎక్కడ కూడా కులప్రస్తావని లేకపోయినా కూడా ఎస్సీ,ఎస్టీ కేసులు ఏ విధంగా నమోదు చేస్తారని ప్రశ్నించారు. అధికారమనేది ఎప్పటికీ ఎవరికి శాశ్వతం కాదు అని, రాజకీయాలలో ఉన్నప్పుడు ప్రతిపక్షం విమర్శలు చేసుకున్నప్పుడు వాటిని ధీటుగా సమాధానం ఇవ్వాలి కానీ, ఇలా ఎన్ని రోజులు అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కుతారు అని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అంటే 2014 సంవత్సరం నుండి 2023 వ సంవత్సరం వరకు అది కేవలం కేసిఆర్, హయాంలోని ఈరోజు ఇల్లందు ప్రాంతం గురించి ఇంతగొప్పగాచెప్పుకుం టున్నామంటే, అది కేవలం భారత రా ష్ట్ర సమితి చేసిన అభివృద్ధే తప్ప ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమీ లేదు. అభివృద్ధి విషయంలో ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మింగుడు పడలేని సత్యమని అన్నారు. ఈరోజు బిఆర్ఎస్ పార్టీని విమర్శించే నాయకులు మరి ఆరోజు జరిగిన అభివృద్ధిని కేసీఆర్, హయాంలో జరిగింది అని చెప్పుకుంటున్నారా లేకపోతే కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిందని చెప్పుకుంటున్నారా, ఒకసారి మీకు మీరు ఆత్మ పరిశీలన చేసుకోండి. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి జరిగింది కేవలం ఈ పది సంవత్సరాల కాలంలోనే, ఆనాటి బిఆర్ఎస్ అధికారంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుడు తప్ప, ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఇల్లందు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమిటి, ఎన్నో నిధులు తీసుకొచ్చినారు అని ప్రశ్నించారు. ప్రజల నిశితంగా అన్ని గమనిస్తున్నారని ఈ విధంగా కేసులతో ప్రతిపక్ష పార్టీ వారి గొంతులను నొక్కాలని చూస్తే ప్రజలు అన్ని గమనిస్తున్నారని, పదవులు అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఇలాంటి వింత పొగడలు మానుకోకపోతే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి చరమ గీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, మరలా వచ్చేది గులాబీ ప్రభుత్వమేనని హెచ్చరించారు..



## ప్రముఖ సినీ గాయకులు ఎస్పీ బాలు జయంతి సందర్భంగా పాటల పోటీలు

**భద్రాచలం,మే 31 (మనం న్యూస్ ):** జూన్ 4 తేదీన గాన గంధర్వులు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం 80 వ జన్మదిన సందర్భంగా దివికేగిన బాలు పాటల స్మృతిలో రెండు తెలుగు రాష్ట్రాల గాయనీ,గాయకులకు పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి స్వరాంజలి నిర్వాహకులు గాయకుడు పోకల శ్రీనివాస్ తెలిపారు..బాలు పాటలు అంటే ఎంతో ఇష్టంగా ఉన్న స్వతహాగా గాయకుడు ఆర్గనైజర్ అయిన పోకల శ్రీనివాస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండు తెలుగు రాష్ట్రాల గాయనీ,గాయకులకోసం పాటల పోటీలు నిర్వహిస్తున్నారు.ఇప్పటికే 50 మంది గాయనీ,గాయకులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుని పాటల పోటీలకు సిద్ధమయ్యారు.ముగ్గురు సంగీత విద్వాంసులు ఈ పాటల పోటీలకు న్యాయ నిర్ణేతలు గా వ్యవహరిస్తారు.గాయనీ, గాయకులు ట్రాక్ మీద మాత్రమే పాటలను పాడాల్సి ఉంటుంది అని తెలిపారు..ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పాటల పోటీలు జరుగుతాయని,గెలుపొందిన గాయనీ,గాయకులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అదే రోజు రాత్రి 8 గంటలకు విజేతలకు క్యాష్ ప్రైజ్ బహుమతులు అందచేస్తారు.రాత్రి 7 గంటల నుంచి హైదరాబాద్ కు చెందిన




గాయనీ,గాయకుల చేత బాలు మధురమైన పాటల సంగీత విభావరి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుడు పోకల శ్రీనివాస్ తెలిపారు.గెలుపొందిన గాయనీ,గాయకులు మహిళలకు, పురుషులకు వేర్వేరుగా ప్రైజ్ మనీ బహుమతులతో పాటు మరో మూడు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని,పట్టణ ఉన్నతాధికారులు,పట్టణ ప్రముఖులు,కళాభిమానులు, సంగీతాభిమనులు ఎస్పీ బాలు జన్మదినం సందర్భంగా ఈవెంట్ కు వస్తున్నారు అని,పట్టణ ప్రముఖుల సహాయ సహకారాలతో నిర్వహించే కార్యక్రమానికి అందరికీ ఆహ్వానం పలుకుతున్న నిర్వాహకులు పోకల శ్రీనివాస్ తెలిపారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**ఇల్లందు, మే 31 (మనం న్యూస్) :** ఇల్లందు మే 31 ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందులోని జెకె క్రీడా మైదానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి కోరిక మేరకు రాష్ట్ర ఉత్తమ పి ఎల్ వి సతీష్ ఖండేల్వాల్, ఆధ్వర్యంలో నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పారా లీగల్ వాలంటీర్ జొన్నల ఉపేందర్ నాథ్, లాయర్ దంతాల ఆనంద్, లు మాట్లాడుతూ...పొగాకు వినియోగం వల్ల ప్రపంచంలో ప్రతి 6 సెకన్లకు ఒకరు మృత్యువాత పడుతున్నారు. భారత్‌లో ఏటా 13 లక్షల మంది పొగాకు కారణంగా చనిపోతున్నారు. ఇది కేవలం ఆరోగ్య సమస్య కాదు, సామాజిక, ఆర్థిక సమస్య కూడా. రోజుకు 50 రూపాయల గుట్కా ఖర్చు పెడితే ఏడాదికి 18 వేలు వృథా అవుతాయని ఆ డబ్బుతో పిల్లల చదువు, కుటుంబ అవసరాలుతీర్చుకోవచ్చునిఅన్నారు.పొగాకు వద్దు - ప్రాణం ముద్దు పొగాకు రహిత ప్రపంచం” అనే నినాదాలతో ప్లెకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు,ఉపాధ్యాయులు, క్రీడాకారులు, యువజన సంఘాల నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం అందరూ లి”పొగాకు ముట్టను, ముట్టనివ్వను. ఆరోగ్య భారతం నిర్మిస్తాను” అని ప్రతిజ్ఞ చేశారు.

